నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సోమవారం 25 మార్చి 2024 పేజీలు 12
ప్రకాశం బాపట్ల






11 లో...

## నేడు సింగరకొండ 69వ వార్షిక ప్రధాన తిరునాళ్లు

- కొండపైన లక్ష్మీనరసింహ స్వామి... దిగువన ప్రసన్నాంజనేయ స్వామి
- విద్యుత్తు దీపాల వెలుగులతో కాంతులీనుతున్న ఆలయాలు
- ఉదయం 5:30 గంటల నుంచి స్వామివార్ల దర్శన ఏర్పాట్లు
- అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి: సహాయక కమిషనర్ సుభద్ర


శింగరకొండ 69వ వార్షిక తిరుణాళ్ళ మహోత్సవ ఆహ్వానము





ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింగరకొండ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వార్ల 69వ వార్షిక తిరుణాళ్ళ మహోత్సవానికి విచ్చేయుచున్న అతిరధ మహారధులకు, భక్తులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు స్వాగతం... సుస్వాగతం



యస్. కోటిరెడ్డి
కార్యనిర్వహణాధికారి
శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం



నర్రావుల కొండలు
ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్
శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం

శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానం
శింగరకొండ
అద్దంకి (మం), బాపట్ల జిల్లా

ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం నుండి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వరకు ఉచిత బస్సు సౌకర్యం కలదు.





శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానము
శింగరకొండ, అద్దంకి మండలము, బాపట్ల జిల్లా.

69వ వార్షిక తిరునాళ్ల మహోత్సవములు

తేది : 23-03-2024 నుండి 25-03-2024 వరకు



స్వామియే స్వయముగా ఆవిర్భవించి క్షేత్ర మహిమలు కలిగిన దివ్య క్షేత్రము శింగరకొండ

నందు తేది : 23-03-2024 ఉ. 9.00 గం॥లకు ధ్వజారోహణ, సాయంత్రం గం. 6.00 లకు గజవాహన సేవ

తేది : 24-03-2024 ఉ॥ 6.30 గంటలకు విశేష అభిషేకములు, సాయంత్రం గం. 6.00 లకు ఉష్ణవాహన సేవ

తేది : 25-03-2024 సోమవారం ఉదయం 5.00 గం. నుండి స్వామి వారి దివ్య దర్శనము.

సాయంత్రం గం. 6.00 లకు రథోత్సవము.

ఈ మహోత్సవములో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కావలసినదిగా కోరుచున్నాము.

పార్కింగ్ స్థలములు :

1. అద్దంకి వైపు నుండి వచ్చు వాహనములకు కూకట్ల కన్వెన్షన్ హాల్ ప్రక్క నుండి 99 అడుగుల విగ్రహము వరకు
2. నరసరావుపేట వైపు నుంచి వచ్చు వాహనములకు చక్రాయపాలెం వైపు గల ఆర్చ్ గేట్ వద్ద.
3. శింగరకొండ పాలెం వైపు వచ్చు వాహనదారులు శింగరకొండ పాలెం యం.పి.హెచ్. స్కూల్ వద్ద.

వాహనాల మళ్ళింపు :

1) ఒంగోలు నుంచి హైదరాబాద్ వెళ్ళు వాహనాలు వయా మార్టూరు, చిలకలూరిపేట, నర్సరావుపేట మీదుగా.
2) వినుకొండ నుంచు వాహనాలు సంతమాగులూరు అడ్డరోడ్డు నుంచి చిలకలూరిపేట మీదుగా ఒంగోలు.
3) నంద్యాల, కడప నుంచి వచ్చు వాహనాలు పొదిలి, చీమకుర్తి, ఒంగోలు మీదుగా గుంటూరు, చెన్నైకు

ట్రాఫిక్ మళ్ళింపు : మేదరమెట్ల పైలాన్ నుంచి మార్టూరు మీదుగా

తల్లాప్రగడ సుభద్ర
సహాయ కమిషనర్
మరియు కార్యనిర్వహణాధికారి



దేవస్థానములో జరుగు రాతి ముఖమండపము పున:నిర్మాణమునకు మరియు వివిధ అభివృద్ధి పనులకు భక్తులు సహకరించి విరివిగా విరాళములు ఇచ్చి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు. పరోక్షముగా aptemples.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా E-Hundi, E- Donations మరియు అన్ని స్వామివారి సేవలలో పాల్గొనవచ్చును.

శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానము / శింగరకొండ, అద్దంకి మండలం, బాపట్ల జిల్లా.

## ఆనంద్ నగర్ చర్చి ఆధ్వర్యంలో ఘనంగా మట్టల ఆదివారం పండుగ



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల ఆనంద్ నగర్ లూథరన్ చర్చి ఆధ్వర్యంలో మట్టల ఆదివారం పండుగను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సండే స్కూల్ పిల్లలు ఈత చెట్టు మట్టలతో ఆనంద్ నగర్ వీధులలో దావీదు కుమారునికే జై ప్రభువు పేరిట వచ్చు రాజు స్తుతింపబడును గాక అని కేకలతో సందడి చేశారు. ఈ సందర్బంగా సండేస్కూల్ టీచర్ మాట్లాడుతూ యేసు ప్రభువు జేరుసలేం పట్టణంలో ప్రప్రథమంగా ప్రవేశించినపుడు అక్కడి ప్రజలు యేసు ప్రభువును గాడిదపై తీసుకుని వస్తూ పెద్దఎత్తున వివిధ రకాల మట్టలతో (చెట్ల కోమ్మలతో) ఘన స్వాగతం పలుకుతారు. దీనినే క్రైస్తవులు మట్టల పండుగగా ఆచరిస్తారని అన్నారు. ఈ పండగను గుడ్ ఫ్రైడేకు ముందు వచ్చే ఆదివారం జరుపు కొంటారు. ఈ వారాన్ని పరిశుద్ధ వారంగా పరిగణిస్తారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సండేస్కూల్ టీచర్ కొప్పోలు అపర్ణ,ఆనంద్ నగర్ యూత్ పాల్గొన్నారు.

## మార్చి 28 న బాపట్ల జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: 2024-25 బాపట్ల బార్ అసోసియేషన్ ఎన్నికలు జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ హాలులో మార్చి 28 న జరుగుతాయని ఎన్నికల అధికారి బెజ్జం వెంకటేశ్వర్లు తెలియజేశారు. అధ్యక్ష పదవికి పోటీ పడుతున్న ముగ్గురు విన్నకోట సత్యప్రసాద్, ఎన్ వి ఎస్ ఎన్ ఎస్ ప్రసాదరావు ,సి రవికుమార్ లు పోటీలో ఉన్నారన్నారు. అదే విధంగా జనరల్ సెక్రటరీగా లంబు సాంబయ్య ,ఇమ్మడిశెట్టి సతీష్ పోటీలో ఉన్నారు.ఇప్పటికే వైస్ ప్రెసిడెంట్ గా జి.సువర్ణ నాగమోహిని ,జాయింట్ సెక్రటరీ గా కట్టా కొర్నేలియా ,ట్రెజరర్ గా అంగలకుదురు నటరాజన్ ,లైబ్రరీ సెక్రటరీగా సి.ప్రేమచంద్ ,లేడి రిప్రజెంటిటివ్ గా కత్తి.నాగలక్ష్మి లు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారని తెలిపారు. న్యాయవాదులు తప్పనిసరిగా రాష్ట్ర బార్ కౌన్సిల్ జారీ చేసిన గుర్తింపు కార్డు తీసుకురావాలని సూచించారు. ఈ ఎన్నికలకు సహాయకులుగా గోన కిశోర్ ,అకిశెట్టి మాధురి వ్యవహరిస్తారని న్యాయవాది ,ఎన్నికల అధికారి బెజ్జం వెంకటేశ్వర్లు తెలిపారు.

## 502 రోజులుగా నిరంతరాయంగా కొనసాగుతున్న అన్న క్యాంటీన్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్:నందమూరి తారకరామారావు శత జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో బాపట్ల నియోజకవర్గ టిడిపి, జనసేన పార్టీ ఉమ్మడి ఎం.ఎల్.ఏ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నందు 502వ రోజు బాపట్ల పట్టణంకు చెందిన పాపినేని సత్య నారాయణ వర్ధంతి సందర్బంగా వారి కుటుంబ సభ్యుల సహకారము తో దాదాపు 400 మంది పేదలకు అన్న వితరణ చేయడం జరిగింది.వారి కుటుంబ సభ్యులను బాపట్ల నియోజకవర్గ టిడిపి, జనసే ఓన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ దుసాల్వతో సన్మాంచి, కృతజ్ఞతలు తెలిపారు.

# చేనేతలకు అన్ని విధాలుగా అండగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ



రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా చేనేత పద్మశాలీలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆర్థికంగా రాజకీయంగా తోడ్పాటు అందిచిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి పట్టెం శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం పట్టెం మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పద్మశాలీయులు చేనేత వృత్తి నీకాక ఇతర వృతులైన వ్యాపారస్తులు గా అనేక రకాలుగా ఉన్నారని వారందరికీ పద్మశాలి కార్పొరేషన్ ద్వార ఋణాలు ఇవ్వటానికి నిదులు కేటాయించాలని కోరారు. నేతన్న నేస్తం తో పాటు గతం లో దివంగత నేత వైయస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న చేనేత సంక్షేమ పథకాలను అమలు చేయాలని, గత పథకాలకు సంబంధించిన యారాన్ సబ్సిడి, పావలా వడ్డీ లకు రావలసిన బకాయిలను చెల్లించాలని,50.సం. రాలకు ఇస్తున్న చేనేత ఫెన్షన్స్ లకు క్రొత్తగా పెట్టిన నిబంధనలను తొలగించాలని ఆ విధంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరచాలని కోరారు. వివిధ నియోజక వర్గాల లో ఉన్న చేనేత కులాలకు జనాబా దామాషా ప్రకారం వారికి తగిన ప్రాధాన్యత అన్ని రంగాలలో ఇవ్వాలని ఈ అంశాలను మన పార్టీ మ్యానిఫ్యాస్టో లోపెట్టి అమలుచేయాలని వారు పేర్కొన్నారు. అలాగే ఈ ఎన్నికలలో చేనేత లకు మంగళగిరి, ఎమ్మిగనూరు నియోజక వర్గాలకు సిట్లు ఇచ్చి నందులకు జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంక్షేమ పథకాలు అమలు, అభివృధి కొనసాగాలంటే మరల రాబోవు ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను 175 స్థానాలను గెలిపించి మరల వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నీ ముఖ్యమంత్రి గా చేయాలని పద్మశాలీల జీవన విధానం మెరుగుపరచడానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కి అండగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## చిన్నారులతో కలసి మట్టల ఆదివారంలో పాల్గొన్న నాయకులు



రేపల్లె, మేజర్‌న్యూస్: క్రైస్తవులు గుడ్ ఫ్రైడే ముందు ఆదివారం మట్టల ఆదివారం గా పవిత్రంగా జరుపుకుంటారు అందులో భాగంగానే చిన్నారులు ఈత ఆకులను పూలతో అలంకరించి వాడవాడల తిరుగుతూ రాజులకు రాజైన యేసయ్యకు జై అంటూ నినాదాలు చేస్తూ అందరినీ ఉత్తేజంప చేస్తున్న సందర్భంలో స్థానిక ఐదో వార్డులో చిన్నారుల ర్యాలీలో రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు రేపల్లె వైయస్సార్ పార్టీ అభ్యర్థి డాక్టర్ ఈవూరి గణేష్ పాల్గొని చిన్నారులలో నూతన ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా మోపిదేవి మాట్లాడుతూ ప్రపంచం మొత్తం శాంతి సమాధానాలతో మెలగడానికి క్రైస్తవ్యం ఎంతగానో కృషి చేసిందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ క్రీస్తు మార్గంలో నడుస్తూ ఎదుటి వ్యక్తికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థి డాక్టర్ గణేష్ మాట్లాడుతూ ప్రపంచంలో విద్య వైద్య రంగానికి అధిక ప్రాధాన్యతనిచ్చిన క్రైస్తవ్యం దేశ ప్రజల రక్షణకు మార్గం అయిందన్నారు. ప్రతి ఒక్కరూ శాంతిని గ్రహించి స్నేహ సంబంధాలు కలిగి జీవించాలని తద్వారా సమాజంలో ఎలాంటి ఘర్షణ భావాలు జరగవని డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కట్టమంగ వైస్ చైర్మన్లు తూనుగుంట్ల కాశి విశ్వనాథ్ గుప్తా గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్ పట్టణ వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి వార్డు కౌన్సిలర్ నీలా లక్ష్మణ బాబు వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్షరమే ప్రపంచాన్ని శాసిస్తుంది-రక్షిస్తుంది: వెంకుసనాతన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ప్రపంచాన్ని నేడు అక్షరం శాసిస్తుందని అక్షరం రానిదే రక్షణ లేదని వర్ధమాన రచయిత వెంకుసనాతన అన్నారు. సీనియర్ సిటిజన్స్ కార్యాల యంలో సాహితి భారతి ఆధ్వర్యంలో ప్రపంచ కవిత దినో త్సవ వారోత్సవాల భాగంగా జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వెంకు సనాతన ప్రసంగించారు. ప్రపం చంలో నేడు సాహితీవేత్తలు కవితా దినోత్సవం జరుపుకుంటున్నారని అక్షరం నేరవకపోతే రక్షణ కరువవుతుందని వెంకు సనాతన అన్నారు. సాహితీ భారతి ఉపాధ్యక్షులు మర్రి మాలాద్రి రావు సభకు అధ్యక్షత వహించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు మాట్లాడుతూ అందరికీ అర్థమయ్యే తెలుగు భాష లో వచన కవిత్వానికి ప్రాధాన్యత సంతరించుకుంటుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ రచయితలు బందా సుందర దుర్గా ప్రసాద్, ప్రజా కవి డాక్టర్ శ్రీనివాస్, వెంకు సనాతన లను ఎం.ఎల్ .వి ప్రసాద్ లను సాహితీ భారతీ రచయితలు శాలవాలతో సన్మానించారు. సభకు సాహితీ భారతి కార్యదర్శి కస్తూరి శ్రీనివాసరావు స్వాగతం పలికారు. ఉపాధ్యక్షులు మర్రి మాలాద్రి రావు సభకు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో దేవి కృష్ణారావు, వెంకట్రావు, కె సుబ్బారావు, ఎం గుప్తా, ఎన్ వి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు. సాహితీ భారత అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ సభా కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కె ఎస్ రావు వందన సమర్పణ చేశారు.

## చిరు వ్యాపారులకు బి.ఎఫ్.ఏ గొడుగుల పంపిణీ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలంలోని భట్టిప్రోలు-అద్దేపల్లి గ్రామంలో చిరు వ్యాపారం చేసుకుంటున్న వ్యాపారులకు భట్టిప్రోలు ఫ్రెండ్స్ అసోసియేషన్ (హైదరాబాద్)ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత గొడుగులు పంపిణీ చేయడం జరిగింది. ఫ్రెండ్స్ అసోసియేషన్ 2011వ సంవత్సరంలో స్థాపించడం జరిగింది.అసోసియేషన్ స్థాపించిన దగ్గర నుంచి గ్రామంలో సమాజానికి అవసరమైన పలు కార్యక్రమాలు చేయటం జరిగింది.భట్టిప్రోలు శ్రీదండి పార్వతి అమ్మవారి దేవాలయం చుట్టూ ప్రహరీ గోడలు సుమారుగా రూ 15 లక్షలతో నిర్మించడం జరిగింది. భట్టిప్రో లు లో విద్యాభ్యాసం పూర్తి చేసుకుని వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు కలిసి తాము జన్మించిన గ్రామానికి ఏదైనా చేయాలన్న ఆలోచనతో ఫ్రెండ్స్ అసోసి యేషన్ స్థాపించటంజరిగింది.ఈ ఫ్రెండ్స్ అసోసియేషన్ ద్వారా భట్టిప్రోలు-అద్దేపల్లి గ్రామంలో చాలా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.అదేవిధంగా మండల కేంద్రమైన భట్టిప్రోలు నందు పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించడానికి ఫ్రెండ్స్ అసోసియేషన్ వారు ముందుకు వచ్చారు.పంచాయతీ పాలకమండలి సలహాలు తీసుకుని అతి తొందర్లో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మిస్తామని ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు తెలియజేశారు. అంతేకాకుండా ఈరోజు శ్రీ భ్రమరాం బశ్రీమ ల్లేశ్వర స్వామివారి రథోత్సవాన్ని పురస్కరించుకొని విచ్చేస్తున్న భక్తులకు అవసరమైన 1200 మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిఎఫ్ మెంబర్స్ కె సత్యనారాయణ,బొలి శెట్టి జయబాబు,కే శ్రీనాథ్,వినోద్, ఆదినారాయణ,బొలిశెట్టి శ్రీనివాసరావు,వంగర బాబు,పసుపులేటి శివరాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామానికి విచ్చేసిన అశోక్ బాబు సతీమణి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిపోలు గ్రామంలో వేమూరు నియోజకవర్గ వైయస్సార్సీపి అభ్యర్థి వరుకూటి అశోక బాబు సతీమణి లక్ష్మి మండల పరిషత్ వైస్ ఎంపీపీ కౌతరపు పిచ్చయ్య శాస్త్రి దంపతులను నివాసములో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. శ్రీభ్రమరాంబమల్లేశ్వర స్వామి వారి కళ్యాణ మహొత్సవానికి లక్ష్మీ విచ్చేశారు.స్వామి వారి కళ్యాణం లో పాల్గొన్న పిచ్చియ్య శాస్త్రి దంపతులను లక్ష్మి వారి ఇంటి వద్ద కలిశారు.అనంతరం గ్రామ ప్రజలతో మమేకమై వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరిస్తామని తెలియజేశారు.ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తపరిచినారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ దావూరి వెంకట లలితామల్లేశ్వర రావు, జడ్పీటిసి తిరువీధుల ఉదయ భాస్కరి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయంలో ఆలయశుద్ధి కార్యక్రమం



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం వెదుళ్ళపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ గంగా పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి వారి, రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి, ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవాలయంలో పరిసరాలు స్వామివారి ఆభరణములు, శుభ్రపరిచే కార్యక్రమం ఆదివారం నిర్వహించారు వద్దవర్తి పద్మాకర్ శిష్య బృందం ( 25 మంది) గుంటూరు వారి ఆధ్వర్యంలో జరిగినది. అనంతరం వీరికి ఆలయ వంశపారం పర్య ధర్మకర్త బాపట్ల జ్ఞాన సత్యప్రసాద్, పద్మావతి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు బాలయ్య, శ్రీనివాసచార్యులు, శివ ప్రసాద్, సాంబశివరావు, బివి లక్ష్మి ప్రసాద్ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు అండగా నిలిచిన యువ నాయకులు

రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె నియోజకవర్గం పేటేరు గ్రామపంచాయతీకి చెందిన పుసులూరి విజయ్ కుమార్, చెరుకుపల్లి మండలం కావూరు గ్రామానికి చెందిన కనపర్తి పాపమ్మ, మట్టా శ్యామ్ లు ఆకస్మికంగా మృతి చెందిన వార్త తెలుసుకున్న రేపల్లె వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థి డాక్టర్ ఈవూరి గణేష్ తనయులు డాక్టర్ సృజన్ హుటాహుటిన బాధిత కుటుంబాల వారిని పరామర్శించి వారి మృతిక సంతాపం తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత



కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పెటేరులో మృతి చెందిన విజయ్ కుమార్ మృతదేహానికి గ్రామ వైఎస్ఆర్ పార్టీ ఇంచార్జ్ కనపర్తి రవి కిరణ్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు రావు లక్ష్మీ నెహ్రూ ప్రభాకర్ రావు పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# కందుకూరులో పసుపు జెండా ఎగరాలి: వేమిరెడ్డి, ఇంటూరి





కందుకూరు మేజర్‌న్యూస్: నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికు కందుకూరు నియోజక వర్గం ప్రజలు అపూర్వ రీతిలో స్వాగతం పలికారు. వేలాదిగా తరలివచ్చిన మూడు పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు అడుగడు గునా నీరాజ నాలు పలుకుతూ స్వాగతించారు. పర్యటన ప్రారంభం నుంచి చివరిదాకా ఫుల్ జోష్ తో కదం తొక్కుతూ అభిమాన నేతను ఆశీర్వదించారు. ఆత్మీయ సమావేశంలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈసారి ఎన్నికల్లో తెలుగుదేశం బిజెపి జనసేన ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో అన్ని విధాలుగా నష్టపోయిన రాష్ట్రాన్ని, తిరిగి గాడిలో పెట్టాలన్న ఉద్దేశంతోనే మూడు పార్టీలు కూటమిగా ఏర్పడి ప్రజల ముందుకు వచ్చాయని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా వైసిపి ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారని అన్నారు. కందుకూరులో అభ్యర్థిగా పోటీ చేయబోతున్న ఇంటూరి నాగేశ్వరరావు ప్రజల అభిమానాన్ని సంపాదించుకున్నారని గుర్తుచేస్తూ, రాబోయే ఎన్నికల్లో ఆయనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈసారి ఎన్నికల్లో కందుకూరులో చరిత్ర సృష్టించబోతున్నామని వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పార్టీ నాయకులంతా చిన్న చిన్న విభేదాలు పక్కన పెట్టి, పార్టీ గెలుపు కోసం ఈ 55 రోజులు కష్టపడాలని నేతలు, కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. ఇక్కడికి వచ్చిన ఇంత మంది అభిమానులను చూస్తుంటే... ఇది పరిచయ కార్యక్రమం లాగా లేదని, విజయోత్సవ సభ లాగా కనిపిస్తోందని సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల తరువాత కందుకూరులో ప్రజల సౌకర్యం కోసం ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేస్తానని చెప్పారు. కందుకూరును అన్ని విధాలుగా అభివృద్ధి చేసి, ఒక మోడల్ లాగా తీర్చిదిద్దేలా బాధ్యత తీసుకుంటానని వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు. నెల్లూరు ఎంపీగా తనను, కందుకూరు ఎమ్మెల్యేగా ఇంటూరి నాగేశ్వరరావును అందరూ ఆశీర్వదించాలని అభ్యర్థించారు. ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ తనకు ఇంచార్జి పదవి వచ్చినప్పటి నుంచి నిత్యం ప్రజల మధ్య తిరిగానని, ప్రజలకు పార్టీ కార్యకర్తలకు అన్నివేళ అండగా నిలిచానని చెప్పారు. నియో జక వర్గంలో పార్టీలో అందరిని సమన్వయం చేసుకొని, రాబోయే ఎన్నికల్లో విజయం సాధిస్తానన్న నమ్మకం ఉందన్నారు. నియోజకవర్గం లోని పలు ప్రాంతాల నుంచి వందలాదిమంది వైసిపి నాయకులు, కార్య కర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం, నియోజకవర్గ పరిశీలకురాలు కుసుమకుమారి, వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు రాకేష్, టిడిపి పట్టణ, మండల అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, నార్నే రోశయ్య, రాచగర్ల సుబ్బారావు, జనిగర్ల నాగరాజు, మాదాల లక్ష్మీ నరసింహం, బిజెపి నాయకులు ఘట్టమనేని హరిబాబు, ఉన్నం భాస్కరరావు, బిజెపి జనసేన నాయకులు దొరస్వామి నాయుడు, శ్రీనివాసులు, ఇంకా మూడు పార్టీల సంబంధించిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కె.బిట్రగుంటలో మంత్రి ఆదిమూలపుకు ఘనస్వాగతం

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కే.బిట్రగుంట గ్రామంలో ఆదివారం సాయంత్రం పల్లె పల్లెకు జగనన్న కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కొండేపి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ బాబు రాకతో కే.బిట్రగుంట గ్రామ వైసిపి నాయకులు ప్రజలు ఆధ్వర్యంలో మంత్రికి పూలతో వర్ష కురిపించారు. 2024లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన సంక్షేమ పథకాలు చిరస్థాయిగా నిలవాలంటే మళ్ళీ జగనన్న ప్రభుత్వం రావాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్, మండల జేఏసీ కన్వీనర్ చంద్రయ్య, నాయకులు, గ్రామ వైసీపీ నాయకులు చెంచురెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## నన్ను యంపిగా శివని ఎమెల్యే గా గెలిపించండి: చెవిరెడ్డి



ముండ్లమూరు, మేజర్ న్యూస్: ఒంగోలు యం. పి గా తనను, దర్శి ఎమెల్యేగా బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డిని గెలిపించాలని ఒంగోలు పార్లమెంట్ వైకాపా అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కోరారు. మండలం లోని ఉమా మహేశ్వరపురంలో ఆదివారం చెవిరెడ్డి, బూచేపల్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి నిత్యం ప్రజలు కోసం ఆలోచించే నాయకుడు జగనన్న అన్నారు. సంతనూతల పాడు ఎమెల్యే సుధాకర్ బాబు మాట్లాడుతూ రాష్ట్రా అభివృద్ధి జగన్ తోనే అభివృద్ధి సాధ్యం అని, పేద ప్రజలు కు పలు పథకాల ను ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లో ని అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెండాలన్న ద్యేయం తో మూడు రాజధానులు ఏర్పాటు చేశారు అన్నారు. జడ్. పి ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ మహిళ ల ఆర్థిక ఏదేగెందుకు జగన్ మోహన్ రెడ్డి పలు పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన డివైఎఫ్ఐ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : స్వాతంత్ర్య సమర యోధులు విప్లవ వీరులు షాహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 93వ వర్ధంతి వారోత్సవాలలో భాగంగా డివైఎఫ్ఐ నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ నగర్ భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రంలో విజ్ఞాన కేంద్రం కన్వీనర్ పీరు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ జిల్లా కార్యదర్శి పునాటీ ఆంజనేయులు, మాజీ నాయకులు కర్రీ బాలచంద్రం చలింద్రం ప్రారంభించారు.

ఈ సందర్భంగా పూనాటీ ఆంజనేయులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం తునప్రాయంగా అర్పించిన త్యాగధనులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ దేవ్‌లు అన్నారు. నేటి యువత భగత్‌సింగ్ లాంటి విప్లవ వీరులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. నిరుద్యోగులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కల్పించడం లో విఫలం చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో నగర నాయకులు హరి కృష్ణ, దాసు, సురేషు సురేష్ వెంకటేష్, తదితరులు, పాల్గొన్నారు.

## నన్ను అందరించండి..అభివృద్ధి చేస్తా : అన్నా రాంబాబు

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని నాగేండ్లముడుపు గ్రామంలో వైసిపి ప్రచార కార్యక్రమం ఎంతో ప్రజా ఆదరణతో సాగుతుంది. గ్రామంలోని మహిళలు ఎమ్మెల్యే అన్నా రాంబాబుకు హరతులు పట్టి బ్రహ్మ రథం పట్టారు. ఇంటి ఇంటికి తిరుగుతున్న రాంబాబుకు జగనన్న ఆదించిన సంక్షేమ పథకాలు మాకు ఎంతో అండగా తోర్పాటు అందించ్చాయిని వివరించారు. ఈ సందర్భంగా గిద్దలూరు ఎమ్మెల్యే మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు జగనన్న అందించిన సంక్షేమ పథకాలు వారి జీవన ప్రమాణాలకు ఆదర్శంగా నిలిచాయన్నారు. నవరత్నాలను పేదలందరికీ ఇల్లు పేరుతో నిరుపేదలకు గూడు కల్పించిన మహానీయుడు మన జగనన్న అని తెలియజేశారు. త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో మార్కాపురం ఎమ్మెల్యేగా నన్ను, ఒంగోలు పార్లమెంటు సభ్యులుగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలను అఖండమైన మెజార్టీతో గెలిపించాలన్నారు. గ్రామ సర్పంచి తిరుమల. బాల సుబ్బమ్మ, మండల జెసిఎస్ కన్వీనర్ కలువ రామాంజనేయరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మురారి వెంకటేశ్వర్లు, జిల్లా జేఏసీ కన్వీనర్ భవనం రామచంద్రారెడ్డి, సర్పంచులు టి.రమణారెడ్డి, గంట వెంకటరెడ్డి, జాన్ రత్నం, మండల కో ఆప్షన్ షేక్ అక్బర్ అలీ, మండల వైసీపీ సీనియర్ నాయకులు సూరెడ్డి రామసుబ్బారెడ్డి, కలువ బాల గురువారెడ్డి, దేవిరెడ్డి. భాస్కర్ రెడ్డి, తాటికొండ దాసయ్య, కుందూరు శ్రీకాంత్‌రెడ్డి, వెన్న సత్యనారాయణ రెడ్డి, వైసిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 30న పౌరసత్వ సవరణ చట్టానికి నిరసనగా ర్యాలీ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చిన పౌరసత్వ సవరణ చట్టానికి నిరసనగా ఈనెల 30వ తేదీన చేపట్టబోయే నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని ముస్లీం, ప్రజా సంఘాల నేతలు పిలుపునిచ్చారు. రాజ్యాంగ విరుద్ధమైన ఈ నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలని మతపరమైన ఓటు బ్యాంకు రాజకీయాలతో ప్రశాంతంగా జీవించే ప్రజల మధ్య చిచ్చుపెట్టడం తగదని రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందన్నారు. ఒంగోలు నగరంలో పాత కూరగాయల మార్కెట్ సెంటర్లోని మౌలానా అబుల్ కలాం ఆజాద్ విగ్రహం వద్ద నుంచి జిల్లా కలెక్టర్ ఆఫీస్ వరకు శాంతియుత నిరసన ప్రదర్శన నిర్వహించనునట్లు ఈ కార్యక్రమానికి వామపక్ష లౌకిక వాదులతో పాటు ముస్లిం సామాజిక వర్గం నుంచి కూడా పెద్ద ఎత్తున ఈ ర్యాలీలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇస్లాంపేట ముస్లిం కమ్యూనిటీ హాలులో నిరసన కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని వామపక్ష ముస్లిం ప్రజా సంఘాల నాయకులు ఆవిష్కరించారు. సీనియర్ ముస్లిం నాయకులు సయ్యద్ సర్దార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి మతాలకతీతంగా పార్టీలకతీతంగా ప్రజాస్వామిక వాదులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ ముస్లిం నాయకులు ఏఐటీయూసీ సయ్యద్ సర్దార్, ముస్లిం సామాజిక కార్యకర్తలు హైకోర్టు అడ్వకేట్ షేక్ కరిముల్లా, ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి సయ్యద్ ఇస్మాయిల్, పఠాన్ కరీముల్లా ఖాన్, షేక్ కపిల్ భాష, ఆవాజ్ సయ్యద్ హుస్సేన్, ఇన్సాఫ్ షేక్ సాలార్, షేక్ అబ్దుల్ రావుఫ్, షేక్ ఖాజా, తదితరులు పాల్గొన్నారు.

## చదలవాడకు కళామిత్ర పురస్కారం ప్రదానం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆదివారం ఉదయం స్థానిక ఒంగోలులోని వి.ఐ.పి రోడ్డునందుగల 'పద్య సారస్వత పరిషత్' సంస్థ ఆవరణలో ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు, ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డు గ్రహీత, పద్యభారతి చదలవాడ లక్ష్మీ నరసింహారావును కలిసి వారు చేస్తున్న సాహిత్య సేవకు గుర్తింపుగా వారికి కళామిత్ర ప్రతిభా పురస్కారాన్ని ప్రదానం చేసినట్లు కళామిత్రమండలి (తెలుగు లోగిలి) జాతీయ సంస్థ అధ్యక్షులు డా.నూనె అంకమ్మరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ మాట్లాడుతూలక్ష్మీ నరసింహారావు 'ప్రబంధ యుగకర్త ఎర్రప్రెగడ' అనే పరిశీలనా గ్రంథంతోపాటు, శ్రీ గిరి వెంకటేశ్వర శతకం, పద్యభారతి ఖండకావ్యాన్ని, తెలుగు జాతీయములు, నానుడులు, పుట్టుపూర్వోత్తరములు, రోజుకో సూక్తి మొదలగు గ్రంథాలను రచించారని అన్నారు. ఆయన సాంప్రదాయ బద్ధంగా పద్య కవిత్వం రాయడంలో గొప్ప వారని, పద్య సాహిత్యం పట్ల వారి సేవలు నిరుపమానమైనవని, అందుకే వారికి ఈ అవార్డును ప్రదానం చేస్తున్నామని నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షుడు కుర్రా ప్రసాద్ బాబు, నాగినేని నరసింహారావు మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు మిడసల మల్లిఖార్జునరావు, ప్రముఖ కవి యు.వి రత్నం, నటులు ధేనువకొండ సుబ్బారావు, సాహితీ పోషకులు ఓరుగంటి ప్రసాద్, పి. గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ప్రకాశంలో అన్నీ స్థానాల్లో అభ్యర్థులను నిలబెడతాం

### భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర సమన్వయ సారధి మిరియం శ్రీనివాసులు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రానున్న ఎన్నికల్లో భారత చైతన్య యువజన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లాలో అన్ని స్థానాలకు అభ్యర్థులను నిలబెట్టి తమ సత్తా చాటుతుందని భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర సమన్వయ సారధి మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత రాజకీయ పార్టీలకు దీటుగా బీసీవై పార్టీ పోటీలో ఉండి ఓటింగ్ శాతాన్ని పెంచుకునే ప్రయత్నం చేస్తుందని అలాగే అత్యధిక జనాభా గలిగిన కులాలను చైతన్య పరిచే విధంగా తమ పార్టీ గుర్తు చెరుకు రైతు గుర్తు ను ప్రజల్లోకి తీసుకెళ్తామని కొత్త రాజకీయ పార్టీ బీసీవై వివిధ రాజకీయ పార్టీల గెలుపు ఓటములను తారుమారు చేస్తుందని అన్నారు. బహుజనుల ఆత్మ గౌరవం కొరకు ఏర్పడిన పార్టీ బీసీవై అని తెలిపారు 76 సంవత్సరాలుగా అధికారానికి దూరంగా ఉన్నటువంటి కులాలను రాజ్యాధికారం వైపు తీసుకెళ్లటమే బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ ధ్యేయం అని అన్నారు. రాష్ట్రంలో రాజకీయాలు ప్రక్షాళన జరగాలని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న నేటి పాలకులకు సమర గీతం పాడాలని తెలిపారు.

## నేడు అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు

దర్శి, మేజర్‌న్యూస్: హరి హర సుతాన్ అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలను దర్శిలో ఘనంగా నిర్వహించటానికి అయ్యప్ప స్వామి దేవాలయం కమిటీ అన్ని ఏర్పాట్లు చేశారు. మణికంఠునికి సోమవారం ఉదయం 5 గంటల నుండే ప్రత్యేక పూజలు జరుగుతాయి అని తెలిపారు. 12 గంటలు నుండి అన్నదాన కార్యక్రమం జరుగుతుంది అని తెలిపారు. సాయంత్రం పట్టణ పుర వీధుల స్వామి వారి ఉత్సవ విగ్రహాలు ఊరిగింపు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. భజన, సాంస్కృతిక కార్యక్రమాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వేగేశన, నామన



బాపట్ల రూరల్ మేజర్ న్యూస్ : బాపట్ల మండలం, కొండు బోట్లవారిపాలెం గ్రామం కు చెందిన కూనపురెడ్డి అంకమ్మ రావు (లేటు) శైలజ కుమారుడు వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధువరులైన గోపి రాజు, రమ్య చందన లను ఆశీర్వాదించిన బాపట్ల నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ, జనసేన పార్టీ కోఆర్డినేటర్ నామన వెంకట శివన్నారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ సైన్యం ఆధ్వర్యంలో ఘనంగా మట్టల ఆదివారం వేడుకలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్ రక్షణ సైన్యం విద్యానగర్ కేర్ కమాండింగ్ ఆఫీసర్స్ మేజర్ డి.ఏబు, మేజర్ డి. జ్యోతి ఆధ్వర్యంలో మట్టల ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏసుప్రభు చివరిసారిగా యేరుష లేము లోనికి ప్రవేశించిన రోజు, రక్షణ సైన్యం మందిరము నుండి పురవీధులలో అనేకమంది చిన్నారులతో సంతోషంగా ఊరేగింపు చేసినారు. మేజర్. ఏబు మాట్లాడుతూ యేసు ప్రభువు గాడిద మీద ఎక్కి యెరూషలేము లోనికి ప్రవేశించారు అని బోధించారు. ప్రపంచమంతా మట్టల ఆదివారం సంతోషంగా జరుపుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు జి. ఏ. మణి భూషణ్, మేడి చక్రవర్తి, బోడ షరూర్ చంద్ర , విజయ్ కుమార్, కొండ్రు కరుణాకర్, సంఘ పెద్దలు, చిన్నారులు పాల్గొన్నారు.

## బ్యాంక్ ఆడిట్‌పై అవగాహన



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని ఐసిఎఐ భవన్‌లో జరిగిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిధిగా సిఎ మండవ స్వప్న డిప్యూటీ కమీషనర్ ఆఫ్ స్టేట్ ట్యాక్స్, ముఖ్య సన్మాన గ్రహీతగా సిఎ ముప్పాల సుబ్బారావు, సెక్రటరీ ఎస్ఐఆర్‌సి, మాజీ ఆఫీసర్ పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య వ్యక్తగా సిఎ డిసి జైన్ చెన్నై, సిఎ సంకా వేణుగోపాల్ హైదరాబాద్ విచ్చేసి బ్యాంక్ ఆడిట్‌పై అవగాహన కలిగించారు. ముఖ్య వక్తలు మాట్లాడుతూ బ్యాంక్ ఆడిట్ రాబోయే రోజుల్లో కీలకంగా మారుతుందని ఎన్నో మెళకువలు తెలియచేసి కొత్త కొత్త ప్రావిజన్స్‌పై విశదీకరించారు. ఈ సమా వేశానికి జిల్లా నలుమూలల నుండి 75 మంది సిఏలు పాల్గొని వారి వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ సమావేశాన్ని ఒంగోలు బ్రాంచ్ చైర్మన్ సిఎ శ్రీమన్నారాయణ, వైస్‌చైర్మన్ సిఎ ప్రేమ్ కుమార్, సెక్రటరీ సిఎ సౌజన్య, ట్రెజరర్ సిఎ కృష్ణ కిషోర్, సిఎ రంగనాయకులు, సిఎ చైతన్య రెడ్డి పర్యవేక్షించారు. ఈ సదస్సుకు సీనియర్ చార్టెర్డ్ అకౌంటెంట్స్ సిఎ కూరపాటి సుబ్బారావు, సిఎ బాల, సిఎ రంగనాధం, సిఎ మండవ విజయకుమార్, సిఎ రాంప్రసాద్, సిఎ జగన్మోహన్, సిఎ రాజేంద్రప్రసాద్‌లు పాల్గొన్నారు.

## పూణేలో ఉగ్రకు ఘనస్వాగతం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఆదివారం మహారాష్ట్రలోని పూణే నగరంలో కనిగిరి ప్రాంతానికి చెందిన తెలుగు ప్రజల ఆత్మీయ సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన మాజీ ఎమ్మెల్యే, కనిగిరి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డికి మండలానికి చెందిన పలువురు టీడీపీ జనసేన నాయకులు అభిమానులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసిన నాయకులు ఆత్మీయ సమావేశానికి కనిగిరి ప్రాంతానికి మండలానికి చెందిన పూణేలో నివాసముంటున్న తెలుగువారి కి సమాచారం అందించి తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. డాక్టర్ ఉగ్రకు స్వాగతం పలికినవారిలో గూడంశెట్టి రవికుమార్, షేక్ నాయబ్ రసూల్, ఆర్.కె.వలి, యారవ వెంకటేష్, చిన్నా, కామన బోయిన శ్రీనివాసులు యాదవ్ బ్రదర్స్, షేక్ ఖలీల్, పలువురు అభిమానులు ఉన్నారు.

# మళ్లీ జగనన్ననే సీఎం: బూచేపల్లి





దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రజలు ఎన్నికలు ఎప్పుడు వస్తాయో, మరో మారు జగనన్నకి ఓటు వేసి గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమెల్యే, దర్శి వైకాపా అభ్యర్థి బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి అన్నారు. దర్శి పట్టణంలోని 11వ వార్డులో మన ఊరికి మన శివన్న ఎన్నికల ప్రచారంను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే భారీ స్థాయిలో సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత జగనన్న దే నన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు వైకాపా తోనే సాధ్యం అన్నారు. జడ్‌పి ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ పేద ప్రజలు పిల్లలు ఉన్నత చదువులు చదవాలనే ఉద్దేశ్యంతో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెట్టడం జరిగింది అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశ పెట్టారని అన్నారు. కార్యక్రమంకు ముందుగా మసీద్‌లో ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేనేత కుటుంబం ఆత్మహత్యకు కారకులపై చర్యలు తీసుకోవాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: చేనేత కార్మికుడు కుటుంబం ఆత్మహ త్యకు కారకులైన రెవెన్యూ అధికారులను, భూ ఆక్రమణ దారులపై చట్ట పరమైన తీసుకో వాలని తెలుగుదేశం పార్టీ చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వి. నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడు తూ వైఎస్ఆర్ జిల్లా ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం గ్రామానికి చెందిన పాలెం సుబ్బారావు చేనేత వృత్తినే జీవనాధారంగా చేసుకుని జీవనం సాగిస్తున్న సుబ్బారావు తనకు ఉన్న అప్పులను తీర్చుకోవడానికి పూర్వీకులు నుంచి సక్రమించిని భూమిని సుబ్బారావు కుటుంబానికి తెలియకుండా రెవెన్యూ అధికారులు అధికార పార్టీకి చెందిన కట్టా శ్రావణి పేరుతో ఆన్లైన్లో ఎక్కించడంతో తన భూమిని కబ్జా చేశారని తన భూమిని తనకు అప్పగించాలని కొంత కాలంగా రెవెన్యూ అధికారుల చుట్టూ ప్రదక్షణలు చేసినా ఫలితం లేక పోవడంతో శనివారం సుబ్బారావు రైలు కింద పడి మృతి చెందగా సుబ్బారావు భార్య పద్మావతి, కుమార్తె వినయలు తాము ఉంటున్న ఇంట్లో ఆత్మహత్య చేసుకున్నారని బాలాజీ ఆవేదన చెందారు. ఆత్మహత్య చేసుకున్న సుబ్బారావు కుటుంబానికి ఒక్కొక్కరికి రూ. 50 లక్షలు ఏక్స్ గ్రేషియా అందించి ఆత్మహత్యకు కారకులైన రెవెన్యూ అధికారులను భూ కబ్జాదారులను కఠినంగా శిక్షించాలని జి.వి. డిమాండ్ చేశారు.

## శివప్రసాద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ జన్మదిన వేడుకలు ఆదివారం రేపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. చెరుకుపల్లి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ర్యాలీగా వెళ్లి శివప్రసాద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి భారీ కేక్ ను కట్ చేసి పూలమాలతో శాలువాలతో శివప్రసాదును సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాతా ఏడుకొండలు, మండల తెలుగు యువత అధ్యక్షులు కాటూరి నాగేశ్వరరావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు వీరంకి వెంకట శివ, చెరుకుపల్లి టౌన్ టిడిపి అధ్యక్షులు నాగుల పున్నారావు, బలుసుల పాలెం గ్రామ టిడిపి అధ్యక్షులు శంకరా బాబు, టిడిపి నాయకులు కేసన రామకృష్ణ గౌడ్, నాగుల తిరుపతిరావు, మండవ తాతాజీ, సొంటి కోటయ్య, కాటూరి శ్రీహరి, బోలగాని సుబ్బారావు, చల్ల రవికుమార్, మండవ బుల్లిబాబు, క్లస్టర్ ఇంచార్జ్ ఉయ్యూరు శివకృష్ణ, కనగాల గ్రామ పార్టీ అధ్యక్షులు ఆల రామకృష్ణ యాదవ్, చిన్ని ప్రసాద్, రాము, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## భూ బకాసులను శిక్షించాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: చేనేత కార్మికుడు కుటుంబం ఆత్మహత్యకు కారకులైన రెవెన్యూ అధికారులను, భూ ఆక్రమణ దారులపై చట్ట పరమైన తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం భట్టిప్రోలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ జిల్లా ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం గ్రామానికి చెందిన పాలెం సుబ్బారావు చేనేత వృత్తినే జీవనాధారంగా చేసుకుని జీవనం సాగిస్తున్న సుబ్బారావు తనకు ఉన్న అప్పులను తీర్చుకోవడానికి పూర్వీకులు నుంచి సక్రమించిని భూమిని సుబ్బారావు కుటుంబానికి తెలియకుండా రెవెన్యూ అధికారులు అధికార పార్టీకి చెందిన కట్టా శ్రావణి పేరుతో ఆన్లైన్లో ఎక్కించడంతో తన భూమిని కబ్జా చేశారని తన భూమిని తనకు అప్పగించాలని కొంత కాలంగా రెవెన్యూ అధికారుల చుట్టూ ప్రదక్షణలు చేసినా ఫలితం లేక పోవడంతో శనివారం సుబ్బారావు రైలు కింద పడి మృతి చెందగా, సుబ్బారావు భార్య పద్మావతి,కుమార్తె వినయ లు తాము ఉంటున్న ఇంట్లో ఆత్మహత్య చేసుకున్నారని బాలాజీ ఆవేదన చెం దారు. ఆత్మహత్య చేసుకున్న సుబ్బారావు కుటుంబానికి ఒక్కొక్కరికి రూ.50 లక్షలు ఏక్స్ గ్రేషియా అందించి ఆత్మహత్యకు కారకులైన రెవెన్యూ అధికారులను భూ కబ్జాదారులను కఠినంగా శిక్షించాలని బాలాజీ డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యులు కొడాలి రామ కోటేశ్వరరావు,జి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సుబ్బమ్మ భౌతికకాయానికి ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన నివాళి



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పునాయుడుపాలెం గ్రామానికి చెందిన కొండేపి ఎమ్మెల్యే డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి మాతృమూర్తి శనివారం రాత్రి కన్నుమూసిన సంగతి అందరికీ తెలిసిందే. ఆదివారం సుబ్బమ్మ భౌతిక కాయానికి పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు మాజీ శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్, అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ తనయులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య, పారిశ్రామిక వేత్తలు బెల్లం కోటయ్య, దామచర్ల పూర్ణచంద్రరావు, టంగుటూరు మండలానికి చెందిన మండల టిడిపి అధ్యక్షుడు కే.విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, టిడిపి సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, కొండేపి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కసుకుర్తి భాస్కర్, కొండేపి నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు సుబ్బమ్మ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ స్వామిని, వారి కుటుంబ సభ్యులను నాయకులు పరామర్శించి ఓదార్చరు. అనంతరం హిందూ సాంప్రదాయ ప్రకారం కోటమ్మకు కన్నీటి వీడ్కోలతో భూస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తూర్పునాయుడు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సుబ్బమ్మ మృతిపై గోరంట్ల సంతాపం



దర్శి, మేజర్‌న్యూస్: కొండేపి శాసనసభ్యులు డోలా బాల వీరాంజనేయ స్వామి మాతృ వియోగం కలిగింది. వయసు రిత్యా అనారోగ్య కారణాలతో శనివారం నాడు ఎమ్మెల్యే మాతృమూర్తి డోలా సుబ్బమ్మ మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న దర్శి నియోజ కవర్గ టిడిపి ఇన్చార్జి గోరంట్ల రవికు మార్ టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం చేరుకుని డోలా సుబ్బ మ్మ పార్థివ దేహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. సుబ్బమ్మ మృతి పట్ల ప్రగాఢ సాను భూతి తెలి పారు. అనంతరం శాసన సభ్యులు శ్రీ డోలా బాల వీరాంజనేయ స్వామిని పరా మర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయన వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గోరంట్ల



దర్శి, మేజర్‌న్యూస్: నూతన వధువరులను నియోజ కవ ర్గం టిడిపి ఇంచార్జ్ గోరంట్ల రవి కుమార్ అశ్వరాధించి, నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీహర్షిణి కళాశాలల లెక్చరర్ దంపూరి సాయిరాం వివా హ కార్యక్ర మం సందర్భంగా వారి తల్లిదండ్రులు దంపూ రి వరప్ర సాద్, శివ నాగేంద్రమ్మల ఆహ్వానం మేరకు శ్రీహర్షిణి విద్యాసంస్థల అధినేత, దరిశి నియోజకవర్గ తెలు గుదేశం పార్టీ ఇంచార్జ్ గోరంట్ల రవికుమార్ ఒంగో లులోని ట్రంక్ రోడ్డులో గల యంఎస్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పా టు చేసిన వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులు దంపూరి సాయిరాం, కీర్తనలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల రవికుమార్ వెంట శ్రీహర్షిణి కళా శాలల ఉపాధ్యాయులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ నాయకులను కలిసిన కందుల నారాయణరెడ్డి



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలో మార్కాపురం నియోజకవర్గ ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి పట్టణంలోని బిజెపి కార్యాలయంలో మిత్రపక్షమైన బిజెపి నాయకులను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో త్వరలో తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి పార్టీల ఆధ్వర్యంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడబోతుందని మార్కాపురంలో ఎన్డీఏ అభ్యర్థిగా కందుల నారాయణరెడ్డి అనే నేను పోటీ చేస్తున్నానని మార్కాపురంలో మిత్ర పక్షాల విజయం ఖాయమని అన్నారు. గ్రామాల్లో తీవ్ర త్రాగునీటి ఏద్దడి ఉందని కనీస అవసరం అయిన త్రాగునీటికి సైతం ప్రజలు అల్లాడిపోతున్నారు. అని ఈ అసమర్ధ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పివి కృష్ణారావు, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు సురేష్ రెడ్డి, తాళ్లపల్లి సత్యనారాయణ, డాక్టర్ షేక్ మౌలాలి, పఠాన్ ఇబ్రహీం తెలుగుదేశం పార్టీ నాయకులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రపంచ క్షయ వ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్ సుమయ ఆధ్వర్యంలో నందు ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవ అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గిద్దలూరు అర్బన్ హెల్త్ క్లినిక్ డాక్టర్లు షరీఫ్, భార్గవ రంగారెడ్డి మాట్లాడుతూ క్షయవ్యాధి అంటువ్యాధి ఇది వ్యాధిగ్రస్తులు దగ్గి నప్పుడు తుంపర్ల ద్వారా ఒకరినుండి ఒకరికి సోకుతుందని ఎక్కువకాలం దగ్గు బరువుతాగ్గటం, గళ్ళ పడటం రెండు వారాల మించి దగ్గు, బరువు తగ్గడం సాయంకాలం వేళలో పెరిగే జ్వరం, దగ్గి నప్పుడు కల్లే లో రక్త పడటడం వంటి లక్షణాలు ఉంటే ప్రభుత్వ ఆసుపత్రి నందు ఉచిత కల్లే పరిక్ష చేసి వ్యాది పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు.టీబీ సూపర్వైజర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ టీబీ వ్యాధిగాస్తులకు ఉచితంగా ఆరు నెలల నుంచి రెండూ సంవత్సరాలు మందులు, నెలకు రూ.500లు డబ్బులు అదిస్తున్నామని అన్నారు. క్షయా వ్యాధికి ఆరునెలలు ఖచ్చితంగా మందులు వాడితే వ్యాధి నయం అవుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, సిహెచ్వోలు, ఆశాలు, ఇతర ఆరోగ్య వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయంలో మంత్రి సురేష్ పూజలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కే.బిట్ర గుంట గ్రామంలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి కొండేపి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ బాబు ప్రత్యేక పూజలు కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైసిపి నాయకులు కే.చెంచు రెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. మంత్రి వెంట మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్, మండల జేఏసీ కన్వీనర్ టి.రామచంద్రయ్య పాల్గొన్నారు.

# వైసీపీ కార్యకర్తలకు అండగా ఉంటా: హనిమిరెడ్డి





బల్లికురవ, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్‌సీపీకి కార్యకర్తలే బలమని, వారికి అండగా ఉంటామని అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పానెం చిన్న హనిమిరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన బల్లికురవ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలతో గ్రామాల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ప్రతి కార్యకర్త రానున్న ఎన్నికలలో ఒక సైనికుడిలా పనిచేసి వైకాపా విజయానికి కృషి చేయాలన్నారు. గ్రామాల్లోని వైసీపీ నాయకులు కార్యకర్తలు విభేదాలు వీడి కలిసికట్టుగా ఐకమత్యంతో పనిచేసి ప్రతి గ్రామం నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ తీసుకురావాలన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ఆర్థిక అభివృద్ధికి జగనన్న పాటుపడుతూ పేదల పక్షాన నిలబడుతున్నారన్నారు. సంక్షేమ పథకాల అమలు కావాలన్నా రాష్ట్రం అభివృద్ధి జరగాలన్న జగనన్నతోనే సాధ్యమని, ప్రతి కార్యకర్త ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న చేసిన అభివృద్ధిని సంక్షేమ పథకాలను వివరించాల న్నారు. గ్రామాలలో కార్యకర్తల మధ్య విభేదాలు సృష్టించేందుకు కుట్రలు జరుగుతాయని అలాంటి కుట్రలను తిప్పి కొట్టాలన్నారు. ఎన్ని రాజకీయ పార్టీలు కూటమిగ కలిసి వచ్చిన ప్రజలంతా జగనన్న వెంటనే ఉన్నారన్నారు. అద్దంకి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనను గెలిపించాలని రానున్న రోజుల్లో పార్టీ కృషి చేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముద్దపాట్టి చంద్రశేఖర రావు (శంకరన్న), మండల కోఆప్షన్ సభ్యులు షేక్ శ్రీనువలి, మంచాల శ్రీనివాస రెడ్డి, కొనిదన సర్పంచ్ తన్నీరు లేపాక్షి విష్ణు, ఏల్చూరి రవీంద్రబాబు, కె.శంకర్ రెడ్డి, మద్దినేని అశోక్, జి.సీతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం





నిజాంపట్నం, మేజర్‌న్యూస్ : ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు కాళేపల్లి గౌరీ శంకర్ తెలియజేశారు. వాసవి క్లబ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజాంపట్నం వారి ఆధ్వర్యంలో పెదకాకాని శంకరాకంటి ఆసుపత్రి వారి సహకారంతో ఆదివారం మండల కేంద్రమైన నిజాంపట్నం వికాస్ పబ్లిక్ స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి శంకర కంటి ఆసుపత్రి సహకరంతో కొన్ని వేల మందికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేసి మం దులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మనమంతా వారిని అభినందించాలని చెప్పారు. రూపాయి ఖర్చు లేకుండా అన్ని పరీక్షలు నిర్వహించి కంటిలో శుక్లాం ఉన్న వారిని వారి వాహనంలోనే తీసుకువెళ్లి ఆపరేషన్ చేయించి మరల పరీక్షించిన శిబిరాలు దగ్గరకు తీసుకురావడం జరుగుతుందని ఆయన చెప్పారు. దీనిలో భాగంగా 223 మందికి కంటిపరీక్షలు నిర్వహించగా 127 మందికి శుక్లాలు ఉన్నట్లు డాక్టర్లు గుర్తించాలని చెప్పారు. వీరికి ఇచ్చిన తేదీల ప్రకారం తీసుకువెళ్లి ఆపరేషన్లు చేయించి మరలా తీసుకురావడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మేఘన, ఇంచార్జ్ గంగాధర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జాయింట్ సెక్రెటరీ డి. బసవరాజు, రీజీయన్ చైర్మన్ వై. సత్యనారాయణ, నిజాంపట్నం వాసవి క్లబ్ ప్రెసిడెంట్ భయా శ్రీనివాసరావు, సెక్రెటరీ కె .హనుమాన్, సభ్యులు వై. వాసు, ఏ .మహేంద్ర కుమార్, వికాస్ స్కూల్ ప్రిన్సిపాల్ అంతిరాజులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులకు అభినందనలు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: ఈనెల 10 తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఆధ్వర్యంలో ఐదవ తరగతిలో చేరినందుకు నిర్వహించిన ఎంట్రన్స్ పరీక్షలలో కలుజువ్వలపాడు పంచా యతీలోని లింగారెడ్డి కాలనీలోని ప్రాథమిక పాఠశాలకు చెందిన ఆరు మంది విద్యార్థులు హాజరు కాగా అందులో ముగ్గురు అమ్మాయిలు, ఒక అబ్బాయికి సీట్లు రావడం జరిగింది. దీంతో పాఠశాల ప్రధానో పాధ్యాయుడు ఎస్ కే మౌలాలి గురుకుల పాఠశాల సీట్లు సాధించిన కొమ్ము అక్షిత, కొమ్ము బ్లేస్సి, కె.తేజ రాణి, కె.హర్షవర్ధన్‌లను స్థానిక పాఠశాల లో వారిని ఘనంగా అభినందించి, స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో సీటు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు ఐదవ తరగతి లో ప్రవేశం ఉంటుందన్నారు. దీంతో విద్యార్థులు ఉన్నత చదువులు చదువ కునేందుకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల పేదల పాలిట వరమని అన్నారు. ఈ పాఠశాలలో సీట్లు సాధించిన ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కొని ఉన్నత స్థాయి కి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యుడితోపాటు ఉపాధ్యాయుడు షేక్షా వలి, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వైసీపీ నేతల భూ దాహానికి చేనేత కుటుంబం బలి: దివి రాంబాబు



చెరుకుపల్లి, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల భూ దాహానికి రెవిన్యూ అధికారుల స్వామి భక్తికి చేనేత కుటుంబం బలైందని రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు అన్నారు.రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాలతో ఆత్మహత్య చేసుకున్న చేనేత కుటుంబానికి నివాళులర్పిస్తూ ఇంతటి దారుణానికి పాలు పడిన ఆ వైసిపి నేతలను అరెస్టు చేసి శిక్షపడేలా చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం సాయంత్రం అంబేద్కర్ సెంటర్లో ఆయన ఆధ్వర్యంలో క్యాండిల్ వెలిగించి, నల్ల రిబ్బన్ తో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ కడప జిల్లా, ఒంటిమిట్ట మండలం, కొత్త మాధవరం గ్రామం చేనేత కుటుంబానికి చెందిన పాలా సుబ్బారావుకు చెందిన మూడు ఎకరాల భూమిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు అక్రమంగా లాక్కోవడంతో కుటుంబం మొత్తం ఆత్మహత్యకు పాల్పడ్డారు. జగన్మోహన్ రెడ్డి, ఆయన ముఠా పేదల భూములు అక్రమంగా కొట్టేయటమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. ల్యాండ్, వైన్, మైనింగ్ మాఫియాలతో రాష్ట్రాన్ని దోచుకున్న జగన్ రెడ్డి ఇప్పుడు పేద ప్రజల సిరాస్తులుపై పడ్డారు.ప్రజల ఆస్తులు ఏ విధంగా అన్యాకాంతం అవుతున్నాయో చెప్పటానికి ఈ ఆత్మహత్యలే ఉదాహరణ అని ఆయన తెలిపారు. ఈ ఆత్మహత్యలకు జగన్మోహన్ రెడ్డి బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ, చెరుకుపల్లి టౌన్ టిడిపి అధ్యక్షులు నాగుల పున్నారావు, కందుల వెంకటేశ్వరరావు, వి శ్రీనివాసరావు, దివి శ్రీనివాసరావు, ఎం ఆర్ కే మూర్తి, విన్నకోటి రామారావు, పెనుమర్తి రత్తయ్య, ఓరుగంటూ శివ నాగేంద్రం, ఈ ఊరి దుర్గాప్రసాద్, సొంటి కోటయ్య, కాటూరి శ్రీహరి, లచ్చి వెంకటేష్, వేము మోహన బాబు, మండూరి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



## రైజ్‌లో అట్టహాసంగా వీడ్కోలు వేడుకలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక వల్లూరు సమీపం లోని రైజ్ కృష్ణ సాయిగాంధీ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ నందు నేడు విద్యార్థులు వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాలల కరెస్పాండెంట్ శిద్దా హనుమంత రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ సాయి గాంధీ కళాశాల సియస్ఇ, సియస్ఇ-డిఎస్, ఇసిఇ విభాగాలకు సంబంధించిన విద్యార్థులు ఫేర్‌వెల్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇంజినీరింగ్ తృతీయ సంవత్సరం విద్యార్థులు తమ సీనియర్స్ 4వ సంవత్సరము విద్యార్థులను కార్యక్రమానికి ఆహ్వానించిన తీరు అందరిని అలరించింది. విద్యార్థులు వారి వారి విభాగాలకు చెందిన బ్యానర్లను ఆవిష్కరించిన తీరు అందరిని అలరించింది. సీనియర్ విద్యార్థులు అనుభవాలను అందరితో పంచుకుంటూ భావోద్వేగానికి గురి అయ్యారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరిని అలరించాయి. ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ డాక్టర్ కెవి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నాల్గొవ సంవత్సరము విద్యార్థులకు తమ కళాశాలలో ఇప్పటికే 75శాతం (రిజిస్టర్ అయిన వారిలో) విద్యార్థులకు ఉద్యోగాలను కల్పించినట్లు, తృతీయ సంవత్సరంలో ఉన్న విద్యార్థులకు కూడా ట్రైనింగ్ ఇస్తున్నట్లు తెలియ చేశారు. విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించటం వలన సీనియర్స్ వారి అనుభవాలను జూనియర్స్‌కు తెలియచేసేందుకు దోహతపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో విభాగాధిపతులు ఎస్వి రవికుమార్ (ఇసిఇ) ఐజాక్ పాల్ (సిఎస్ఇ), అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా స్వామివార్లకు పంచామృతాలతో అభిషేకం







అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి లక్ష్మీనరసింహస్వామి వార్ల 69వ వార్షిక తిరుణాళ్ల ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు స్వామివార్లకు పంచామృతాలతో అభిషేక కార్యక్రమాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో వేద పండితులు వంగల హరి శంకరావధాని నేతృత్వంలో అర్చకస్వాములు మన్యసూక్త ఏకాదశ వారాభిషేకం చేపట్టారు. స్వామి వారి మూలవిరాట్ కు ఉదయం 6 గంటల నుంచి 11 మంది రుత్వికులు నలుగురు వేద పండితులచే మహాన్యాస పూర్వక ఏకాదశి సూక్త వారాభిషేకం జరిపించారు. 11 గంటల తర్వాత స్వామివారిని అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయ విమాన శిఖరం దాత నల్లమలపు విజయభాస్కర్ రెడ్డి శ్రీదేవి దంపతులు ఔత్సాహిక భక్తుల సంధి రెడ్డి శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు. లక్ష్మీ నరసింహ స్వామి వారికి భాగవతుల నరసింహచార్యులు నేతృత్వంలో స్వామివారికి పంచామృతాభిషేకం అనంతరం ప్రత్యేక అలంకరణ చేసి భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు.

## ముత్తుములను కలిసిన కొంగలవీడు ఎస్టీ కాలనీ నాయకులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్చార్జి ముత్తుముల అశోక్ రెడ్డిని కొంగలవీడు గ్రామంలోని ఎస్టీ కాలనీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువా వేసి



ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు ప్రజలకు స్థానికంగా అనునిత్యం అందుబాటులో ఉండే ముత్తుముల అశోక్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కొంగలవీడు ఎస్టీ కాలనీకి చెందిన వార్డు మెంబర్ జగన్నాథం రమణయ్య, వైస్ సర్పంచ్ దాసరి సురేష్, మాజీ వైస్ సర్పంచ్ దాసరి చిన్న వెంకటయ్య, కండెల జయరాజు, మేకల సుధాకర్, జగన్నాథ సుబ్బయ్య, జగన్నాథ రంగయ్య, బూత్ ఇన్ఛార్జ్ జిఎం వలి తదితరులు పాల్గొన్నారు.

## మా మద్దతు ఇంటూరి నాగేశ్వరరావుకే

### - స్వర్ణాజీపురం నుంచి తెలుగుదేశం పార్టీలోకి భారీగా చేరికలు

కందుకూరు, మేజర్‌న్యూస్: గుడ్లూరు మండలంలో సైకిల్ స్పీడ్ పెరిగింది. కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు పైన నమ్మకంతో, వివిధ వర్గాల ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్నారు.

ఆదివారం గుడ్లూరు మండలం స్వర్ణాజీపురం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చి నాగేశ్వరరావు గారి సమక్షంలో టిడిపి కండువాలు కప్పుకున్నారు. వారందరికీ ఆత్మీయ



స్వాగతం పలికిన నాగేశ్వరరావు రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని సూచిస్తూ, ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గుడ్లూరు మండలానికి చెందిన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**తెలుగుదేశం పార్టీలో చేరిన వాల్మీకి సంఘం నాయకులు...**

కందుకూరు పట్టణంలోని పలు వార్డులకు చెందిన వాల్మీకి సామాజిక వర్గం నేతలు ఆదివారం వైసీపీని విడిచిపెట్టి తెలుగుదేశం పార్టీకి జై కొట్టారు. నలబోతుల మురళి, జల్లి రంగస్వామి, పాలేటి హైమావతి ఆధ్వర్యంలో కందుకూరు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో పసుపు కండువాలు



కప్పుకున్నారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ దుర్మార్గాలను వ్యతిరేకిస్తూ టిడిపిలో చేరటం సంతోషంగా ఉందని, ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ గెలుపునకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. కొత్తగా పార్టీలో చేరిన వారికి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, ఇంకా పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఎంపి అభ్యర్థి వేమిరెడ్డికి ఘన స్వాగతం

### - వేమిరెడ్డి, నాగేశ్వరరావుకు బ్రహ్మరథం పట్టిన ఆర్యవైశ్యులు, ప్రజలు





కందుకూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం,జనసేన,బిజెపి నెల్లూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి కందుకూరు నియోజకవర్గ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. సింగరాయకొండ వద్దనుంచి మూడు పార్టీల కార్యకర్తలు,నాయకులు నాగేశ్వరారవుతో కలిసి వేమిరెడ్డితో భారీర్యాలీ నిర్వమించారు. ఓగూరు, వాసవినగర్, పట్టణంలోని కోటారెడ్డినగర్ మీదుగాపెద్ద బజారు వరకు ర్యాలీ కొనసాగింది. మార్కెట్ సెంటర్‌లో పొట్టిశ్రీరాములు, పెద్దబజారులో మహాత్మగాంధీ విగ్రహాలకుపూల మాలలు వేసి ఆర్య వైశ్యులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరు మద్దతు ఇవ్వాలని ఎంపిఅభ్యర్థి వేమిరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నాగేశ్వరరావు ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్యులు,ప్రజలు, టిడిపి,జనసేన, బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.





## ముస్లీంకు మేలుచేసింది జగన్‌మోహన్‌రెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గం వైయస్సార్ సిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ ను పట్టణంలోని యర్రగుంట పాలెం , పోతురాజు మిట్ట ముస్లింలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.



ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలకు మేలు చేసిన తండ్రి కొడుకులు వైయస్ రాజశేఖరరెడ్డి, వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, మాజీ కౌన్సిలర్ షేక్ కరిమూన్ తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో చుండూరి ప్రోత్సాహంతో 421 వ రక్తదానం

అద్దంకి, మేజర్ న్యూస్: రోటరీ బ్లడ్ డొనేషన్ చైర్మన్ చుండూరి మురళి సుధాకర్ ప్రోత్సాహంతో 421 వ రక్తదానం ఆదివారం జరిగింది. వెంపరాల గ్రామానికి చెందిన పి. పాపారావు కుమార్తె శరణ్య రక్తహీనతతో బాధపడుతున్న నేపథ్యంలో వైద్యుల సూచన మేరకు ఏ పాజిటివ్ రక్తం అవసరం కాగా మాధవ స్వామి గుడి అర్చకులు భాగవతుల వెంకటాచార్యుల కుమారుడు కొండమాచార్యులు రక్తదానం చేశారు. రక్త దాతను రోటరీ క్లబ్ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చిన్ని మురళీకృష్ణ, మాజీ అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసరావు, మహమ్మద్ రఫీ, చుండూరి మురళి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



# అట్టహాసంగా లక్ష్మీ డయాగ్నస్టిక్ సెంటర్ ప్రారంభం





### విభాగాలను ప్రారంభించిన దామచర్ల జనార్ధన్, నల్లూరి వెంకటేశ్వరరావు

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని ఈస్ట్ కేబీ రెస్టారెంట్ ఎదురు పిడిసిసి బ్యాంకు పక్కన నూతనంగా నెలకొల్పిన లక్ష్మీ డయాగ్నస్టిక్ సెంటర్ ప్రారంభోత్సవం ఆదివారం అట్టహాసంగా జరిగింది. ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్, సిపిఐ సీనియర్ నాయకులు అన్నగారు నల్లూరి వెంకటేశ్వరరావులు పలు విభాగాలను ప్రారంభించారు. ముందుగా అతిథులను సెంటర్ అధినేత నావూరి రాంబాబు సాదర స్వాగతం పలికారు. ప్రారంభోత్సవం అనంతరం దామచర్ల మాట్లాడుతూ నగరంలోని నెల్లూరు బస్టాండ్ సెంటర్లో మనకు అందుబాటులో ఒక డయాగ్నస్టిక్ సెంటర్ రావడం నిజంగా ఈ ప్రాంత వాసులకు అదృష్టంగా భావించవచ్చని తెలిపారు. సుదీర్ఘ అనుభవం కలిగిన రాంబాబు ఆధ్వర్యంలో ఈ ల్యాబ్ పెట్టడం శుభ పరిణామం అన్నారు. జిల్లా రైతు సంఘం అధ్యక్షులు చుండూరి రంగారావు మాట్లాడుతూ రాంబాబు ఒక గొప్ప వ్యక్తి అని ప్రజల పట్ల అంకితభావంతో పని చేస్తారని ధనం గురించి ఎప్పుడూ ఆలోచించరని తెలిపారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం మాట్లాడుతూ ఒక గొప్ప స్వాతంత్ర సమరయోధుల కుటుంబంలో నుంచి వచ్చిన వ్యక్తి రాంబాబు అని ప్రజలకు సేవ చేయటంలో ఎప్పుడూ ముందుంటాడని కొనియాడారు. లక్ష్మీ డయాగ్నస్టిక్ సెంటర్ అధినేత రాంబాబు తక్కువ ఖర్చులోనే అన్ని రోగ నిర్ధారక పరీక్షలు రక్త పరీక్షలు చేయబడునని తెలిపారు. ఒంగోలు ప్రజలు లక్ష్మీ డయాగ్నస్టిక్ సెంటర్‌ని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు గొర్రెపాటి శ్రీనివాసరావు, కార్పొరేటర్ గోపీచంద్, రక్త పరీక్షల సీనియర్ మోస్ట్ టెక్నీషియన్ లక్ష్మీకాంతం, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్, మాజీ కౌన్సిలర్ బంగారు వెంకటేశ్వరరెడ్డి, డాక్టర్ జాకోబ్ దంపతులు, డాక్టర్ శ్రీపతి సురేష్, డాక్టర్ శ్రీపతి విజయ వాణి, రాజ్ కుమార్, అంజయ్య, అంకరాజు, కోటయ్య, పౌర సంఘ నాయకులు, మున్సిపల్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# హైకోర్టు న్యాయమూర్తి శ్రీనివాసరెడ్డికి సాదర స్వాగతం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్ట్‌జడ్జి, ప్రకాశం జిల్లా కోర్ట్ అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి ఆదివారం ఒంగోలు విచ్చేశారు. జిల్లా కోర్టు జ్యుడీషియల్ సమీక్షా సమావేశంలో పాల్గొనటానికి వచ్చిన ఆయనను పోలీస్ గెస్ట్ హౌస్ వద్ద ప్రకాశం జిల్లా కోర్టు ప్రిన్సిపుల్ జడ్జి ఏ. భారతి, జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్, ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు.



# అంగరంగ వైభవంగా కళ్యాణ మల్లేశ్వరుని రథోత్సవం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలులో వేంచేసియున్న శ్రీ భ్రమరాంబ సమేత శ్రీమల్లేశ్వరస్వామి వారి దివ్యరథోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా సాగింది. వేలాదిమంది భక్తులు తరలిరాగా భట్టిప్రోలు పురవీధులు కిక్కిరిసిపోయాయి. ఉదయం స్వామివారికి బిందెతీర్థం, అభిషేకం, నిత్య హోమం, బలిహరణ నిర్వహించారు. సాయంత్రం 6గంటలకు స్వామివారి రథోత్సవం ప్రారంభమైంది. తొలుత రథం వద్ద,రథాంగ హోమం నిర్వహించారు. హోమ పూజలో కౌతరపు పిచ్చయ్యశాస్త్రి -విజయలక్ష్మి దంపతులు, దేవాలయ వంశపారంపర్య ధర్మకర్తలు కొడాలి లక్ష్మీకాంతరావు, కొడాలి రామశాస్త్రి, కొడాలి శంకరరావు, కొడాలి పానకాలరావు లదంపతులు పాల్గొన్నారు. యాగ్నికులు కౌతా సత్యవెంకట నాగరాజేష్ హోమ పూజ జరిపించారు.అనంతరం కళ్యాణమల్లేశ్వరుని ప్రత్యేక వాహనంపై కోవెల నుండి మేళతాళాలతో తీసుకువచ్చి రథంపై ప్రతిష్టించారు. రథాంగ హోమం పూర్తయిన పిమ్మట నిర్వాహకులు, రథం బయలుదేరేందుకు భక్తులకు సూచించగా రథమునకు ఇరువైపులానున్న మోకులను చేత బట్టి రథాన్ని ముందుకు లాగారు. చొప్పదారులు చాకచక్యంగా రథాన్ని ముందుకు నడిపించారు. మల్లేశ్వరుని అత్తవారిల్లుగా పిలువబడే అద్దేపల్లి అమ్మవారి చెట్టు వద్దకు రథం వెళ్ళిన తరువాత పూజలు నిర్వహించి న అనంతరం రథం కోవెలకు తిరుగు ప్రయాణమైంది. ఈరథయాత్ర మొదటి నుంచి పూర్తయి స్వామి వారి కోవెలకు వెళ్లే సమయం సుమారు 5గంటల సమయం పట్టింది.విద్యుత్ శాఖ సిబ్బంది గ్రామ ప్రజలకు,రథోత్సవానికి ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరా సక్రమంగా నిర్వహించారు. తొలుత తాహసీల్దారు ఐ మునిలక్ష్మి, ఆర్ఐ శివరామకృష్ణ, తదితర సిబ్బంది రథాన్ని పరిశీలించారు. రథోత్సవం సందర్భంగా విచ్చేసిన భక్తులకోసం భట్టిప్రోలు ఫ్రెండ్స్ అసోసియేషన్ (హైదరా బాదు) సభ్యులు,స్థానిక వాసవి క్లబ్ ఆధ్వ ర్యంలో అద్దేపల్లి-భట్టిప్రోలు ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు అందించారు. రథోత్సవం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వేమూరు సిఐ పసుపులేటి రామకృష్ణ ఆధ్వర్యంలో, భట్టిప్రోలు ఎస్ఐ కాసుల శ్రీనివాసరావు, చెరుకుపల్లి ఎస్ఐ సురేష్ తమ సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు. రాత్రిగం10లకు హైమశ్రీ గోపాల నాట్య మండలి పేటేరు వారిచే సత్య హరిచంద్ర నాటకం ప్రదర్శించబడింది. ఈ కార్యక్రమాలను దేవాలయ కార్యనిర్వహణాధికారి దీవి వెంకటప్పలా చార్యులు, అద్దేపల్లి భట్టిప్రోలు పద్మశాలియ బహూత్తమ సంఘం సభ్యులుపర్యవేక్షించారు.

# బడుగులను బలితీసుకోవడమేనా సామాజిక న్యాయం:టిడిపి నాయకుల విమర్శ



కనిగిరి, మేజర్‌న్యూస్: జగన్ రెడ్డి పాలనలో బడుగు, బలహీన వర్గాల ఆస్తులకు రక్షణ లేదన్న విషయం చేనేత కుటుంబం బలవన్మరణంతో మరోసారి రుజువైందని టీడీపి నాయకులు విమర్శించారు. రాజంపేట నియోజకవర్గం కొత్త మాధవరంకు చెందిన పాల సుబ్బారావు కుటుంబ సభ్యులు ఆత్మహత్యకు పాల్పడడం పట్ల ఆదివారం టీడీపి శ్రేణులు కళ్ళకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలిపారు. కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ చేనేత కుటుంబం బలవన్మరణానికి ఏం సమాధానం చెప్తావ్ జగన్‌రెడ్డి? ఇదేనా నువ్వు చెబుతున్న సామాజిక న్యాయం అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా కడపలో చేనేత కుటుంబం ఆత్మహత్యకు జగన్ రెడ్డిదే బాధ్యత. వైసీపీ నేతల భూ కబ్జాలకు నిండు కుటుంబం బలైందన్నారు. రాజంపేట నియోజకవర్గం, ఒంటిమిట్ట మండలం, కొత్త మాధవరం గ్రామానికి చెందిన పాల సుబ్బారావు, భార్య పద్మావతి, చిన్న కుమార్తె వినయ ఆత్మహత్యకు పాల్పడటం బాధాకరమని అన్నారు. నీ సొంత జిల్లాలోనే పేదల భూములు లాగేసుకుంటున్నారంటే ఇక రాష్ట్రంలో పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చునని తెలిపారు. వ్యవస్థలను చేతుల్లోకి తీసుకుని రికార్డులు తారుమారు చేస్తున్నారని వైసీపీ నేతల వేధింపులను కుటుంబం తట్టుకోలేక పోయిందన్నారు .కొన్నాళ్ల క్రితం జగన్ సొంత జిల్లా కడపలో నందం సుబ్బయ్య అనే పద్మశాలీ నేతను అత్యంత దారుణంగా చంపేశారని నేటికీ నిందితులపై చర్యల్లేవు. ఇప్పుడు మరో దారుణానికి ఒడిగట్టారని పేర్కొన్నారు .వచ్చే ఎన్నికల్లో బడుగు, బలహీన వర్గాలు జగన్ రెడ్డికి బుద్ధి చెప్పడం ఖాయం అన్నారు.

ఈ కార్యక్రమంలో తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, వివిఆర్ మనోహరరావు, చింతలపూడి తిరుపాలు, షేక్ ఫిరోజ్, తమ్మనేని వెంకటరెడ్డి, యలమంద, బుల్లా బాలబాబు, మాలకొండయ్య, నంబుల వెంకటేశ్వర్లు, పిచ్చాల శ్రీనివాసులురెడ్డి, తిరుపతయ్య, పాలూరి సత్యం, జానీ, పెన్నా వెంకటేశ్వర్లు, గౌడ్, నాగూర్, బరహిమాం, మారుతి, మోజెస్, వాసు, విజయ్, రిజ్వాన్, హరి, ఫారూఖ్, మణి కంట, ప్రసాద్, సురేష్, కాసుల శ్రీరాములు, సుబ్బారెడ్డి, పార్వతీ, స్వప్న, సుధారాణి, అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలందరూ తెలుగుదేశంపార్టీతోనే : దామచర్ల సత్య





పొన్నలూరు, మేజర్‌న్యూస్: బీసీలకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా నిలుస్తుందని టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి అన్నారు. మండలంలోని మాలపాడు పంచాయతీ చెంచుపాలెం గ్రామానికి చెందిన 40 కుటుంబాలు మండల పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు ఆధ్వర్యంలో ఆదివారం దామచర్ల సత్య సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా సత్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా నిలుస్తుందని అన్నారు. తెలుగుదేశం పార్టీకి బీసీల వెన్నుముకని, గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హయాంలో బీసీలకు ఆదరణ పథకం ద్వారా వృత్తి పనిముట్లను అందించడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక బీసీలను ఓటు బ్యాంకుగా చూడడం తప్ప వారి సంక్షేమానికి చేసిందేమీ లేదు అన్నారు. 56 కార్పొరేషన్ పెట్టిన జగన్ మోహన్ రెడ్డి బీసీ కులాలకు రావాల్సిన లోన్లు ఇవ్వకుండా మోసం చేయడం వాస్తవం కాదా అని నిలదీశారు. 2024 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రావడం తథ్యమని, కొండపి నియోజక వర్గానికి ఎమ్మెల్యేగా స్వామిని అధిక మెజార్టీతో గెలిపించాలని ఎంపీగా బాగుంట రాఘవరెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు మండల ప్రసాద్, సీనియర్ నాయకులు కర్ణ కోటిరెడ్డి, జనసేన నియోజకవర్గం కోఆర్డినేటర్ కనపర్తి మనోజ్ కుమార్, బీసీ సెల్ అధ్యక్షులు కుర్ర మల్యాద్రి, గంగిరెడ్డి బ్రహ్మారెడ్డి, మండవ మురళి, మోరబోయిన మాల్యాద్రి, గెట్టిబోయిన మల్లికార్జున, రామనబోయిన తిరుపాలు, ముచ్చు ఆదయ్య, మధు, గుమ్మం సింహాద్రి, మేకన బోయిన మల్లికార్జున, గుమ్మా మహేష్, గుమ సుధాకర్‌తోపాటు పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# జగన్ పాలనలో అర్హులందరికి సంక్షేమ పథకాలు



కనిగిరి, మేజర్‌న్యూస్: పేద ప్రజల ఆర్థికాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. కనిగిరి పట్టణంలో ఆదివారం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల మంజు భార్గవి తో కలిసి వైసీపి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు వైస్ చైర్మన్ పులి శాంతి మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్లీ రాజన్న రాజ్యం రావాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి రాష్ట్ర ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పాలన కొనసాగించారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాణిక్యరావు, ఏఎంసీ చైర్మన్ సాల్మన్ రాజ్,రాష్ట్ర మహిళా విభాగ కార్యదర్శి తమ్మినేని సుజాత, మాజీ ఏఎంసీ చైర్మన్ సరితా రెడ్డి, కౌన్సిలర్లు పసుపులేటి దీప, శ్రీరామ్ సతీష్, దేవ రాజ్, వైసీపి నాయకులు దాసరి మురళి, షఫి ఆజాద్, రిజ్వానా ఖాలక్, పెన్నా ఏడుకొండలు, మున్సిపల్ కోఆప్షన్ చింతం శ్రీనివాసులు,గుడూరు అబ్రహాం లింకన్, షేక్ కాజా, టౌన్ యూత్ అధ్యక్షుడు డాక్టర్ నాయబ్ రసూల్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బొట్టు శ్రీనివాసులు, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, అరుణోదర్, పిల్లి లక్ష్మినారాయణ, లక్ష్మి, నాగమణి, భారతి పాల్గొన్నారు.

## ప్రపంచ టి.బి.డే సందర్భంగా ర్యాలీ



బాపట్ల, మేజర్‌న్యూస్:బాపట్ల పట్టణం శ్రీ పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాల ఆవరణలో బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖవారి ఆధ్వర్యంలో జిల్లా ఎయిడ్స్ ,టి.బి, లెప్రసీ నియంత్రణ విభాగం వారు నిర్వహించిన ర్యాలీ ని(టి.బి వ్యాధి పట్ల అవగాహన నిమిత్తం) జిల్లా ఎయిడ్స్ ,టి.బి, లెప్రసీ అధికారి అయినా డాక్టర్ సి.వి.రమాదేవి జెండా ఊపి ర్యాలీ ని ప్రారంభించినారు.ర్యాలీ డి ఎం హెచ్ ఓ ఆఫీసు నుండి ప్రారంభమై శివాలయం మీదుగా పాత బస్టాండ్ చేరుకొని మానవహారం చేపట్టారు. అనంతరం ఎన్జీవో హోం నందు ఎన్జీవో సమావేశ సభ నిర్వహించినారు. జిల్లా లెప్రసీ ,ఎయిడ్స్, క్షయ నివారణ అధికారి డాక్టర్ సి.వి .రమాదేవి మాట్లాడుతూ ప్రజలందరూ క్షయ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఎవరైనా క్షయ వ్యాధికి గురి అయినట్లయితే ప్రభుత్వం వారు ఇచ్చే 6 నెలల మెడిసిన్ క్రమం తప్పకుండా తీసుకోవాలని దాంతోపాటు క్రమం తప్పకుండా మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలని, క్షయ వ్యాధి గ్రస్తులకూ ప్రభుత్వం వారు ఇచ్చే పథకాలు వినియోగించు కోవాలని కోరారు. గత సంవత్సరం మంచి పని తీరు ప్రదర్శించిన సిబ్బందికి సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ సయ్యద్ జానీభాషా,జిల్లా న్యూక్లియర్ మెడికల్ ఆఫీసర్ షేక్.సాధిక్,ఇంక్లూజ్ మెడికల్ ఆఫీసర్ అరుణ, జిల్లా ఆశ సూపర్వైజర్స్, ఏపీ ఎస్ ఏ సి ఎస్ కౌన్సిలర్స్, ల్యాబ్టెక్నీషియన్స్,జిల్లా లెప్రసీ, టి.బి నివారణ సిబ్బంది, జిల్లా విహాన్ ప్రాజెక్ట్ సిబ్బంది, పీఏస్కే కాలేజ్ ఆఫ్ నర్సింగ్ స్టూడెంట్స్, ఆశ వర్కర్స్,అంగన్వాడీ సిబ్బంది, వైద్యఆరోగ్య శాఖాధికారి కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## అంకమ్మ తల్లి దేవాలయంలో చిన్న హనిమిరెడ్డి పూజలు



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని చెన్నుపల్లి గ్రామంలో శ్రీ అంకమ్మ తల్లి దేవాలయంలో ఆదివారం సందర్భంగా గ్రామ ప్రజలు అమ్మవారికి పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ పూజాకార్యక్రమాలకు అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పాణెం హనిమిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాణెం చిన్న హనిమిరెడ్డి మాట్లాడుతూ అమ్మవారి అనుగ్రహంతో ప్రజలంతా సుఖ, సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని, ముల్లోకాలను ఏలే ఆ జగన్మాత కరుణ కటాక్షాలు ఎల్లపుడు అందరిపై ఉండాలని అన్నారు. ఈయన వెంట గ్రామ సర్పంచి ఏల్చూరి శివ పార్వతి హరిబాబు, మండల కన్వీనర్ ముద్దపాటి చంద్రశేఖరరావు, మంచాల శ్రీనివాస్ రెడ్డి, ఏల్చూరి రవీంద్రబాబు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ శ్రీనువలి తదితరులు ఉన్నారు.

## బీజేపీ ఆయేగా టిడిపి మైనార్టీ ఓట్ బ్యాంక్ వైసీపీ జాయేగా



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీల పూర్తి మద్దతు వైసీపీ అభ్యర్థి, కోన రఘుపతి కే ఉంటుందని మాజీ కౌన్సిలర్, మైనార్టీ నాయకులు సయ్యద్ పీర్ తెలిపారు. బాపట్ల పట్టణంలోని జమీదార్ పేట 6,8 వార్డుల నుంచి 27 మంది ముస్లిం సోదరులు టిడిపి నుంచి వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి తో బిజెపి కలయిక ముస్లిం సమాజాన్ని విచ్ఛిన్నం చేయడానికే అని వారు తెలిపారు. అంతేకాకుండా బాపట్ల నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న కోన రఘుపతికే ఖచ్చితంగా తాము మద్దతు ఉంటుందని ఆయనకు మద్దతుగా ముస్లిం సమాజం నిలబడటమే నిజమైన సహకారం అందించటం అన్నారు. మేము చూసిన బాపట్ల వేరు అభివృద్ధి చెందిన బాపట్ల వేరని మరొకసారి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి, బాపట్లలో కోన రఘుపతి ఖచ్చితంగా విజయం సాధించి ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీల మరింతగా అభివృద్ధి చెందాలని కోరుతున్నామన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రానికి భవిష్యత్తు



కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్ర భవిష్యత్ బాగుండాలంటే చంద్రబాబు బాబు అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని పట్టణ టీడీపీ అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి అన్నారు. ఆదివారం 17వ వార్డులో సూపర్ సిక్స్ పథకాలపై టీడీపీ శ్రేణులు ఇంటింటా తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైకాపా పాలనలో ప్రభుత్వ వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి సూన్యమని పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటేసి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, పార్లమెంట్ అధికార ప్రతినిధి తమ్మనేని వెంకటరెడ్డి, వివిఆర్ మనోహరరావు, చింతలపూడి తిరుపాలు, బుల్లా బాలబాబు, కోటా సురేష్, జాన్సన్, రిజ్వాన్, జక్రయ్య, లక్ష్మయ్య, చిన రామిరెడ్డి, కరణం అరుణ, వాజిదా తులసి, దొరసాని, పార్వతి, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దళితుల గౌరవం కోసం ఐక్యంగా ముందుకు సాగుదాం



రేపల్లె, మేజర్‌న్యూస్: దళితుల దళితుల ఐక్యత, సమానత్వం,అభివృద్ధి కోసం ఐక్యవేదిక ఏర్పాటు.. భవిషత్తులో దళితులు గౌరవం కోసం ఐక్యంగా ముందుకు వెళ్ళాదామని రేపల్లె నియోజకవర్గ దళితుల ఐక్యవేదిక నాయకులు జి.ప్రశాంత్ కుమార్, చందోలు దేవదాస్ దారం.సాంబశివరావు, ఏం.సుధచంద్ర హాసన్, ఏం.రాజారత్నం, కొనశ్రీను,డాక్కా.శ్రీనుబాబు అన్నారు. ఆదివారం పట్టణంలో నియోజకవర్గ దళితుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. దళితుల ఐక్యత, సమానత్వం,అభివృద్ధి కోసం..ఐక్యవేదిక ఏర్పాటు భవిషత్తులో దళితులు గౌరవం కోసం ఐక్యంగా ముందుకు వెళ్ళాదాము దళిత ఐక్య వేదిక నాయకులు ముందుగా అంబేద్కర్- బాబుజగ్జీవన్ రామ్ చిత్రపటా లుకి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రేపల్లె నియోజకవర్గ పరిధిలో 45వేల ఓట్లు కలిగి ఓటర్ల జాబితాలో పెద్ద సంఖ్యాలో ఉన్న దళితులు అని రంగాలో అభివృద్ధి చేయాలి.ప్రధాన రాజకీయపార్టీలో ప్రధాన పదవులు గౌరవం ఇవ్వాలి కోరారు.రేపల్లె నియోజకవర్గంలో భవిషత్తులో శాశనసభకి కూడా ప్రాతినిధ్యం ఇవ్వాలని ఆ దిశగా ఒక వేదికగా ముందుకు వెళ్ళడానికి, దళితు లులో ఉన్న వివిధ రాజకీయ పార్టీలలో ముఖ్యులు, ప్రజా ప్రతినిధులు, అంబేద్కర్-బాబుజగ్జీవన్ రామ్ యువజన సంఘాలు,దళిత ఎంప్లాయిస్ ఫెడరేషన్స్, రేపల్లె నియోజక వర్గ పరిధిలో వివిధ విభాగాలలో సంఘాల లో ప్రముఖులుగా ఉన్న దళితులు అందరం ఉమ్మడిగా ముందుకి వెళ్లామని సూచించారు.రేపల్లె నియోజవర్గంలో పెద్ద సంఖ్యలో ఉన్న ఎస్సి మాదిగ-మాలలా ఐక్యతకొరకు,దళిత గ్రామాలు అభివృద్ధి కోరకు, దళితులుకి రాజకీయ ప్రాధాన్యత ఓట్లు సంఖ్య ప్రకారం పెరిగాలని.దళితులు గౌరవం కోసం కలిసి పని చేద్దాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘాల ఐక్యవేదిక నాయకులు వివిధ సంఘాలలో ఉన్న నాయకులు డాక్టర్ క్రాప.రాహుల్, ఏ.నాగేశ్వర రావు,ఒ.బేదు,ఇమ్మనియేలు భాస్కర్,కె. రవికిరణ్, కూచిపూడి.మోహన్ రావు,పి.హెనోక్,కె.రాజీవ్, కొండద రామ్,డి.విజయ్,నీల.లక్ష్మణ్, టి.శ్రీధర్, ఎం.సుబ్బయ్య, కె.ప్రతాప్,ఏ.కిరణ్,జి.కుమార్, సిహెచ్. మణిలాల్,రామారావు,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా శ్రీనివాస కల్యాణం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్:బాపట్ల పట్టణం చీలు రోడ్డు నందు శ్రీ పాండురంగ స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో శ్రీ లలితా త్రిపుర సుందరి పీఠం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా శ్రీనివాస కల్యాణ మహోత్సవం, సామూహిక సౌభాగ్యప్రద లక్ష్మీకుబేర కుంకుమార్చన కార్యక్రమాలు జరిగాయి. పీఠం నిర్వాహకులు నెమలికంటి హనుమంతరావు ఆధ్వర్యంలో మేడూరి వెంకట అప్పలా చార్యులు, రొంపిచర్ల కేశవా చార్యులు, పరాశరం రఘురామా చార్యులు యాజికంలో శాస్త్రోక్తంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా మట్టల ఆదివారం



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: వేమూరు మండల గ్రామాలలో మట్టల ఆదివారాన్ని క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సండే స్కూల్ విద్యార్థులు పూలతో అలంకరించిన ఈత మట్టలను చేతపట్టి,హోసన్న ఏసుక్రీస్తుకు జయం అంటూ ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఈతమట్టలతో చర్చిలను అలంకరించారు.ఈ సందర్భంగా మట్టల ఆదివార ప్రాధాన్యత గురించి పాస్టర్లు వాక్య సందేశాన్ని అందించారు.

## జంపనిలో ఆనందబాబు తనయుడు ఎన్నికల ప్రచారం



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపాలంటే ముఖ్య మంత్రిగా చంద్రబాబు నాయుడు అధికారంలోని కి రావా లని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు తనయుడు డాక్టర్ నక్కా అఖిలేష్ తెలియజేశారు. ఎన్నికల ప్రచారం లో భాగంగా ఆదివారం సాయంత్రం మండలంలోని జంపని గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు,బాబు షూరిటీ భవి ష్యత్తు గ్యారెంటీ పథకాలపైప్రజలకు వివరించారు. కరపత్రాలు పంచుతూ చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టనున్న సూపర్ సిక్స్ పథకాల గురించి మహిళలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఆయనతో పాటు పార్టీ నాయకులు షేక్ హనీఫ్,వేల్పుల వరప్రసాద్, కొడాలి వెంకట్రావు,గవిని లక్ష్మీదుర్గ, వట్టిప్రోలు యోబు పాల్గొన్నారు.

## రంజాన్ మాస ప్రార్థనలో వేగేశన



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం, వెదుళ్ళపల్లి అక్స ఏ మజిద్ నందు ముస్లిం యూత్, మసీద్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాస సందర్భంగా ముస్లిం సోదరులతో కలసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని అనంతరం ఇఫ్తార్ విందు పాల్గొన్న బాపట్ల నియోజకవర్గ టిడిపి, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ, ముస్లిం పెద్దలు, తెలుగుదేశం పార్టీ నాయకులు ముక్కాముల శివ, గుడిపల్లి సాంబయ్య, ఫరీద్, మీరవాలి, చాంద్ భాష పాల్గొన్నారు.

# ఘనంగా మట్టల ఆదివారం వేడుకలు

మార్కాపురం, మేజర్‌న్యూస్: క్రైస్తవులు ఈస్టర్ ముందుగా వచ్చే మట్టల ఆదివారాన్ని మార్కాపురం తెలుగు బాప్టిస్ట్ టౌన్ చర్చి చిన్నారులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. సండే స్కూల్ చిన్నారులు మట్టలు పట్టుకొని,



పాటలు పాడుతూ వీధులలో తిరిగారు. 'నజరేయుడైన ఏసుక్రీస్తుకి జయహో' అంటూ నినాదాలతో హోరెత్తించారు. కార్యక్రమంలో సండే స్కూల్ చిన్నారులు, చర్చి పాస్టర్, సండే స్కూల్ టీచర్స్, చర్చి పెద్దలు తదితరులు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో తెలుగు బాప్టిస్ట్ టౌన్ చర్చ్ అధ్యక్షులు గండి జైపాల్, ఉపాధ్యక్షుడు కే.జాన్ వినయ్ కుమార్, కార్యదర్శి ఎస్.ప్రభుదాస్, కోశాధికారి డి.రమేష్ బాబు, సండే స్కూల్ సూపర్డెంట్ ఎస్.లావణ్య, యూత్ డైరెక్టర్ డాక్టర్ జి.లీనా గ్రేస్, 16 బ్లాక్ కౌన్సిలర్ దరివేముల హర్షిత బాబి, చర్చి కార్యవర్గ సభ్యులు శ్యామ్ ప్రకాష్, విజయ్ కుమార్, నీలిమ, హెలెన్ లూయిస్, క్వయర్ డైరెక్టర్ బి.ఎలిజిబెత్, పెద్ద ఎత్తున సండే స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# కేపీ నాగార్జున రెడ్డికి పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి మద్ధతు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పిడతల భూపాల్ రెడ్డి కుమారుడు వైస్సార్సీపీ నాయకులు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి



నాయకత్వంలో వారి ముఖ్య అనుచరులతో కలిసి గిద్దలూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జున రెడ్డికి మద్దతుగా గిద్దలూరు పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న రిలయన్స్ మార్ట్‌లో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి పిడతల ప్రవీణ్ పిలుపు మేరకు ముఖ్య ఆతిథిగా గిద్దలూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జున రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా పిడతల ప్రవీణ్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో గిద్దలూరు ఎమ్మెల్యేగా కేపీ నాగార్జున రెడ్డి గెలుపుకోసం శక్తివంచన లేకుండా ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి, వేపించాలని నాయకులు, కార్యకర్తలతో ఆధ్వర్యంలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 14వ వార్డులో నాగార్జునరెడ్డి ఎన్నికల ప్రచారం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీలోని 14వ వార్డు (పిఆర్ కాలనీలో) వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున మార్కాపురం ఎమ్మెల్యే గిద్దలూరు నియోజకవర్గ సమన్వయకర్త కుందూరు నాగార్జున రెడ్డి అక్క పద్మావతి, 14వ వార్డు కౌన్సిలర్ నాసరి సుభాషిని భర్త నాసరి శ్రీనివాసులు,



లింగమయ్య వెంకటేశ్వర్లు ఇంటింటికి తిరిగి మీ పవిత్రమైన ఎమ్మెల్యే ఓటు, ఎంపీ ఓటు ఫ్యాన్ గుర్తుపై ఏసీ వేయించాలని కోరారు. వారు మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని సీఎం చేసుకోవాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గిద్దలూరు నగర పంచాయతీ కోఆప్షన్ సభ్యుడు షేక్ మస్తాన్ వలి, 15వ వార్డు కౌన్సిలర్ శ్రీరాములు, 9వ వార్డు కౌన్సిలర్ ముద్దుల శ్రీనివాసులు, బి.జనార్దన్ రెడ్డి, రవీంద్రారెడ్డి, తిరుపతి రెడ్డి, బాలయ్య, గణేష్, కవలపాటి వెంకటేశ్వర్లు, రమణారెడ్డి మొదలగువారు పాల్గొన్నారు.

# భవిష్యత్ ఫార్మా రంగానిదే

## - డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి







మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రస్తుత పరిస్థితుల్లో ఫార్మా రంగంలో కెరీర్ పరంగా ఎంతో డిమాండ్ ఉందని ఎస్సార్సీ ఫార్మా కంపెనీ అధినేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు. గుంటూరు విజ్ఞాన్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ఫార్మా విజన్ కార్యక్రమానికి ముఖ్య అథితిగా హాజరైన ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కరోనా సమయంలో ఫార్మా రంగంలో కొత్త కొత్త ప్రయోగాలు, టీకాలు, పెద్దఎత్తున ఔషధాల ఆవిష్కరణల కారణంగా ఫార్మా కంపెనీల్లో నిపుణులకు డిమాండ్ ఏర్పడిందన్నారు. దాని ఫలితంగా ఫార్మా రంగంలో అవకాశాలు మెరుగవుతున్నాయి వెల్లడించారు. దేశంలో ఫార్మా రంగానికి అవసరమైన మానవ వనరులను తీర్చిదిద్దే విజ్ఞాన్ లాంటి విద్యాసంస్థల కృషి మాటల్లో చెప్పలేనిది. ఇంటివంటి విద్యాసంస్థల కృషి ఫలితంగానే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత పెరిగాయన్నారు. మరోవైపు ఫార్మా విద్యలో ముఖ్యంగా మాస్టర్స్, పీహెచ్‌డీ స్థాయి కోర్సులు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం నైపర్ క్యాంపస్‌లను ఏర్పాటు చేసిందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు ఏలూరి. ఈ క్యాంపస్ లలో ముఖ్యంగా ఇండస్ట్రీ, రీసెర్చ్ ల్యాబ్స్‌తో ఒప్పందాల ద్వారా ప్రాక్టికాలిటీకి ప్రాధాన్యం ఇచ్చారని, వీటికి జాతీయ స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయంగానూ గుర్తింపు ఉందని తెలిపారు. వీటిల్లో మాస్టర్స్, పీహెచ్‌డీ కోర్సులను పూర్తి చేసుకుంటే ఫార్మా రంగంలో మరింత మెరుగైన అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. అలాగే భారతీయ ఫార్మా రంగం ప్రపంచంలోని అతిపెద్ద ఔషధ పరిశ్రమల జాబితాలో మూడవ స్థానంలో ఉందన్న ఏలూరి. దేశంలోని జనరిక్ ఔషధాల తయారీకి సాధికారత కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు అంతిమంగా పెద్ద ఎత్తున ఉపాధి కల్పనకు దారితీశాయన్నారు. అందువల్ల సుదీర్ఘ కాలం పాటు ఉద్యోగ భద్రత ఉంటుందని చెప్పారు. ఇక నిస్సందేహంగా, భారతీయ ఫార్మా రంగం దేశంలోని వర్ధమాన ప్రతిభావంతులకు అత్యధిక ఉపాధిని కల్పించేలా వ్యవస్థాపక స్ఫూర్తిని వెలికితీసే సామర్థ్యాన్ని కలిగి ఉందని స్పష్టం చేసిన ఏలూరి.. ఆ దిశగా దేశ ఆరోగ్య భద్రతకు తమవంతు కృషి చెయ్యాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కాగా ఈ కార్యక్రమంలో ఏలూరి రామచంద్రారెడ్డి తోపాటు నరసాపురం మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు, ఫార్మాసి కౌన్సిల్ అఫ్ ఇండియా మెంబెర్ ప్రో. ఎస్.రామచంద్ర శెట్టి, రామినేని ధర్మప్రచారక్, ఏబీవీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ జి.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ జగనన్నకు పట్టం కట్టాలి

## - వైసిపి అభ్యర్థులను గెలిపించాలి

**- కందివారిపల్లె యూత్ పరిచయ వేదికలో అన్నా తనయుడు క్రిష్ణ చైతన్య**

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికల్లో యువత మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్టంలో అభివృద్ధి చేసి చూపించిన వైఎస్సార్సీపికి,



ముఖ్యమంత్రి జగనన్నకు పట్టం కట్టాలని ఆశిస్తున్నానని మార్కాపురం నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి,ఎమ్మెల్యే అన్నా రాంబాబు తనయుడు అన్నా కృష్ణ చైతన్య అన్నారు. ఆదివారం మార్కాపురం మండలం కందివారిపల్లి గ్రామానికి చెందిన యూత్ సభ్యులు మార్కాపురం జవహర్ నగర్‌లోని ఎమ్మెల్యే అన్నా నివాసంలో మార్కా పురం అభ్యర్థి అన్నా తనయుడిని కలిసి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా తనయుడు కందివారిపల్లి యూత్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారితో మాట్లాడి సమస్యలు



ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో మార్కాపురం వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన తండ్రి అన్నా రాంబాబుని, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కందివారిపల్లి యూత్ సభ్యులు మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపిస్తాం అని తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో కందివారి పల్లి యూత్ సభ్యులు, పలువురు వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌సిఎం చర్చిలో ఘనంగా మట్టల ఆదివారం

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: స్థానిక రైల్వే స్టేషన్ రహదారిలో గల ఆర్సీఎం చర్చి నందు మట్టల ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా చర్చి ఫాదర్ జాన్ సందేశం ఇస్తూ మట్టల ఆదివారము నుండి ఈస్టర్ వరకు పవిత్రవారంగా క్రైస్తవులు కొనియాడతారన్నారు. ఏసుప్రభు ఏరుషలేము పట్టణానికి గతంలో చాలాసార్లు వచ్చారని చివరిసారిగా తను మరణిస్తానని తెలిసి ఆ పట్టణానికి వచ్చారన్నారు. ఒక గాడిద పిల్లపై కూర్చుని ఏసుక్రీస్తు వస్తున్నప్పుడు యెరూషలేము ప్రజలు కొందరు ఆనందముతో ఆయనను యేసు రాజుకు జయము అని స్తుతించారని, కొందరు ధర్మశాస్త్ర బోధకులు ఆవేశంతో వారిని వారించారని, మరికొందరు ప్రజలు ఏసుప్రభు మరణించబోతున్నాడని ఆవేదన చెందారన్నారు. ఏసు వస్తున్న సమయంలో అక్కడి ప్రజలు ఆయన వచ్చే దారిలో గుడ్డలను పరుస్తూ తాటి మట్టలను,



ఈత మట్టలను, పరుస్తూ జయ జయ ద్వానాలు చేశారన్నారు. యెరూషలేములోని ధర్మశాస్త్ర బోధకులు ఏసుప్రభువును బంధించి అన్యాయంగా నేరారోపణ చేసి మరణశిక్ష విధించి ఆయనను చంపేందుకు సిద్ధమయ్యారన్నారు. ఈ విధంగా ఏసు ప్రభువు మానవాళి పాపపరహారార్థమై మరణానికి ఎదురు వెళ్లారన్నారు. ఈ కార్యక్రమంలో కన్యా స్త్రీలు పీటర్ ఫీలో, అఖిల, శిరీష, ఉపదేశి జయన్న, చర్చి పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

## 30 వార్డులో అన్నా రాంబాబు ఇంటింటి ప్రచారం



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని 30వ వార్డులో ఇంటింటి ప్రచారంలో మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి వెంకట రాంబాబు ఫ్యాన్ గుర్తుకే మీ ఓటు వేసి వేయించి మార్కాపురంలో పోటీ చేసిన నన్ను ఒంగోలు పార్లమెంటరీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని అత్యధిక మెజార్టీ గెలిపించి జగనన్న సీఎంను చేసుకుందాం అని ప్రజలను కోరారు. గిద్దలూరు శాసనసభ్యులు మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అన్న వెంకట రాంబాబు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మన వైయస్సార్ మోహన్ రెడ్డిని సీఎంగా చేసుకుందామన్నారు. మార్కాపురం అభివృద్ధికి మాది భరోసా అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, చైర్మన్లు, వైస్ చైర్మన్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు అత్తులూరి కన్నుమూత

అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి మండల ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు అత్తులూరి హనుమంతరావు ఆదివారం ఉదయం కన్నుమూశారు. గత కొంతకాలంగా అనా రోగ్యంతో గుంటూరు వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఆయన ఆదివారం వేకువజామున మృతి చెందడంతో పట్టణంలోని ఆయన స్వగృహానికి తీసుకువచ్చారు. విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి అద్దంకి నియోజకవర్గం ఇంచార్జ్ పానెం హనిమిరెడ్డి హనుమంతరావు స్వగృహానికి వెళ్లి మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట పట్టణ పార్టీ అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి, కోఆప్షన్ సభ్యులు మహబూబ్ బాషా, నరసింహ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ నర్రావుల కొండలు తదితరులు ఉన్నారు. అద్దంకి మండల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు అత్తులూరి హనుమంతరావు మృతదేహాన్ని అద్దంకి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కూరపాటి రామకోటేశ్వరరావు నివాళులర్పించారు.తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## వైభవంగా గంగమ్మతల్లి విగ్రహప్రతిష్ఠ

### - శాస్త్రోక్తంగా పూజలు చేసి విగ్రహాల, శిఖరకలశ ప్రతిష్ఠ

### - భక్తులకు కోలాహలంగా మారిన దేవస్థానం ఆవరణం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని డిజిపేట రహదారి కెజిబివి ప్రక్కన నూతనంగా నిర్మించిన గంగమ్మతల్లి దేవస్థానం నందు అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ, పోతురాజు విగ్రహం శిఖరకలశ ప్రతిష్ఠ కార్యక్రమం ఆదివారం ఉదయం నిర్ణీత శుభముహూర్త సమయంలో వేదమంత్రాలమధ్య శాస్త్రోక్తంగా పూజలుచేసి ప్రతిష్టించారు. ఈ సందర్భంగా భక్తుల



కోలాహలంతో దేవస్థానం పరిసరాలు కిక్కిరిసి అత్యంత వైభవంగా విగ్రహప్రతిష్ఠ చేశారు. అనంతరం పంచామృత ఫలాభిషేకం నిర్వహించి పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణచేసి కుంకుమార్చన పూజలు నిర్వహించి అనంతరం గత అయిదు రోజులుగా నిర్వహిస్తున్న హెూమపూజలకు సంభందించి పూర్ణాహుతి కార్యక్రమం మేళతాళాలు వేదమంత్రాల మధ్య చేపట్టారు. అనంతరం అమ్మవారికి మహానైవేద్యం సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం వేలాదిమంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలుచేసి మొక్కుబడులు చెల్లించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అదేవిధంగా గత అయిదురోజులుగా కోలాహలంగా నిర్వహిస్తున్న పూజలు ముగించగా చివరిరోజు ప్రతిష్ఠ సందర్భంగా దేవస్థానం నిర్వాహకులు వేలాదిమంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గంగమ్మతల్లి విగ్రహప్రతిష్ఠ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు పూజల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ నిర్వాహకులు పెద్దలు దేవస్థానం శేషవస్త్రాలతో సత్కరించారు.

# సంక్షేమం అభివృద్ధి వైసీపీ ప్రభుత్వ లక్ష్యం

### - వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: జగన్మోహనరెడ్డి నాయకత్వంలోని వైసిపి సంక్షేమ ప్రభుత్వం తిరిగి రావాలని ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించేందుకు సంక్షేమప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కనిగిరి నియోజకవర్గ వైసిపి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. శనివారం,ఆదివారం మండలంలోని డిజిపేట, బోయమడుగుల, అయ్యలూరివారిపల్లె, రేగులచెలక, అంబవరం,ఏ.కొత్తపల్లి, ఆనికాళ్ళపల్లె, నల్లమడుగుల, ఉప్పలపాడు పంచాయితీలలో ప్రజాప్రతినిధులు నాయకులతో కలిసి విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా అయ్యలూరివారిపల్లెలో సర్పంచ్ ముత్యాల భారతి నారాయణరెడ్డి, వైస్ ఎంపిపి భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయా గ్రామాలలో పర్యటించిన దద్దాల ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలో వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులను వివరించి సంక్షేమపాలన అందించడానికి ప్రజలు సహకరించాలని అదేవిధంగా రాష్ట్రంలో ప్రజాసంక్షేమం అభివృద్ధికి వైసిపి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి గతఎన్నికల్లో ఇచ్చిన ప్రతిహామీని చెప్పినసమయంలో లబ్ధిదారులకు అందించినట్లు అదేవిధంగా మహిళలకు సంక్షేమ పథకాలు అమలుచేసి ఆర్థిక చేయూత ఇచ్చి ప్రభుత్వ పదవుల్లో సామాజిక న్యాయం పాటించిన ఘనత సీఎం జగన్మోహనరెడ్డికి దక్కుతుందని అదేవిధంగా ప్రతిఒక్కరు వైసిపికి అండగా నిలబడి కనిగిరి ఎమ్మెల్యేగా నన్ను ఆశీర్వదించి అండగా నిలబడి ఆదరించి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసే అవకాశం కల్పించాలని ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా నన్ను, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర రెడ్డిని భారీఆధిక్యంతో గెలిపించాలని దద్దాల కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దద్దాల నారాయణ, జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ వైయం ప్రసాదరెడ్డి(బన్నీ), మేకల శ్రీనివాసులు యాదవ్, నియోజకవర్గ వైసిపి ప్రముఖులు ముత్యాల భారతినారాయణరెడ్డి(సర్పంచ్), వైస్ ఎంపిపిలు భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి, దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, మండల వైసీపీ అధ్యక్షుడు బి.వెంకటయ్య, జెసియస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, భైరవకోన ట్రస్టుబోర్డు చైర్మన్ సిద్దు రమణారెడ్డి వెంకటరెడ్డి బ్రదర్స్, యూత్ అధ్యక్షుడు బి.రమణయ్య, సర్పంచులు చెరుకుపల్లె రాధాకృష్ణారెడ్డి, వై.ప్రవీణ్ కుమార్, నాయకులు ముడుమాల నారాయణరెడ్డి, కటికాల వెంకటరత్నం, పాలగుళ్ల మల్లికార్జునరెడ్డి, డి.జయరెడ్డి, పులిమాల్యాద్రి బ్రదర్స్, గౌస్ బాషా, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానికులు పాల్గొన్నారు.

# ముత్తుముల సమక్షంలో టీడీపీలోకి 35 విశ్వబ్రాహ్మణ కుటుంబాలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో కంభం పట్టణానికి చెందిన 35 విశ్వ బ్రాహ్మణ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికీ టీడీపీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. నాడు తెలుగుదేశం హయాంలో చేతి వృత్తుల వారిని అన్నీ విధాలుగా చేతోడుగా ఉన్నామని రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం విజయానికి అన్నీ రంగాల వారు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీలో చేరిన విశ్వబ్రాహ్మణ సంఘం ప్రెసిడెంట్ ఎద్దనపూడి లక్ష్మి నారాయణ, ప్రధాన కార్యదర్శులు నల్లగట్ల వీరబ్రహ్మం, చెరుకుపల్లి సుబ్రమణ్యం, కోటగిరి వీరా భాస్కరచారి, మోడీగారి ప్రసాద్, జూపటి వెంకటేశ్వర్లు, బుమాజీ వెంకటరమణ చారి, మేడూరి భాస్కర్, మానేపల్లి నాగ కృష్ణచారి, బోగోలు వెంకటరమణచారి, వడ్లమని సిద్దు, సంగీశెట్టి ముసయ్య, అనుమల్ల చిన్న సుబ్రమణ్యం, అనుమర్ల బాల బ్రహ్మం, నిమ్మారెడ్డి గారి మల్లారెడ్డి, నల్లగట్ల



నాగ బ్రహ్మచారి, పోతురాజు కాశయ్య ఆచారి, దేవపుజా వీరా బ్రహ్మచారి, చెన్నూరి ఆంజనేయులు, చెన్నూరి వీరబ్రహ్మం, గలీజెర్లగ్ల రాయుడు, శంకరచారి (జేసీబీ) మేడూరి నేతాజీ, జూపాటి ఈశ్వరా సాయి, వెంకటరావు, నల్లగట్ల శ్రీనివాసచారి, యేద్దనపూడి వినయ్ చెనూరి బ్రహ్మం, యెడూరి హరిదీప్, యేద్దనపూడి సాయి, నల్లగట్ల విశ్వరూపచారి, నల్లగట్ల గురుబ్రహ్మం, కే.మణివంశీ, అనుమర్ల సాయి, నల్లగట్ల వీరబ్రహ్మం, మండల టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మతల్లి విగ్రహప్రతిష్ఠ పూజల్లో ప్రముఖులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పట్టణంలో నూతనంగా నిర్మించిన గంగమ్మతల్లి దేవస్థానం నందు అమ్మవారి విగ్రహప్రతిష్ఠ ఆదివారం నియోజకవర్గ మండల ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా



కళశారాధన మండపంలో పూజలు నిర్వహించి అనంతరం గంగమ్మతల్లిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం దేవస్థానం కమిటీ పెద్దలు నిర్వాహకులు ప్రముఖులను, నాయకులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ వైయం ప్రసాదరెడ్డి,ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, జడ్పిటిసిలు మేకల శ్రీనివాసులు యాదవ్, గుంటక తిరుపతిరెడ్డి, మడతల కస్తూరిరెడ్డి, వైస్ ఎంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, నాయకులు ముత్యాల నారాయణరెడ్డి, పాలగుళ్ల మల్లికార్జునరెడ్డి, బసివి శేఖర్, పలువురు నాయకులు, దేవస్థానం కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## కాపుల ఆత్మీయ సమ్మేళనం

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పేర్నమిట్ట లింగారెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం సంతనూతలపాడు నియోజకవర్గ స్థాయి కాపుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, సంతనూతలపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరుగు నాగార్జున పాల్గొని మాట్లాడుతూ కాపులకు నేను అండగా ఉంటానని వారిని అన్ని విధాలుగా



ఆదుకుంటానని కాపులందరూ కలిసికట్టుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు. అనంతరం కాపు నాయకులు మంత్రి నాగార్జునను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంతనూతల పాడు నియోజకవర్గ కాపు నాయకులు, వైసీపీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేపీ సమక్షంలో వైసీపీలోకి సంజీవరానిపేట 30ఎస్సీ కుటుంబాలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గిద్దలూరు టౌన్ వైసీపీ కార్యాలయంలో వైసీపీ ఇంచార్జి కేపీ నాగార్జున రెడ్డి సమక్షంలో సంజీవరానిపేట గ్రామానికి చెందిన 30 ఎస్సీ కుటుంబాలు టీడీపీని విడి



వైసీపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికీ కేపీ నాగార్జున రెడ్డి వైసీపీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గంలో వైసీపీ విజయానికి అన్నీ రంగాల కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ చేరిన వారిలో ముఖ్యులు కొమ్మునూరి రంగయ్య, కొమ్మునూరి పెద్ద రంగయ్య, దుగ్గెపోగు రామయ్య, కొమ్మునూరి అల్లూరయ్య, చందాల మల్లయ్య, కొమ్మునూరి లక్ష్మయ్య, ప్రభాకర్, కపిల్, సుందరయ్య, ఆనంద్, ఓబయ్య, సీమోన్, దానమయ్య, పెద్దవీరయ్య, గుళ్ళేన్న తదితరులు చేరారు.

## కొత్తపేట పంచాయతిలో 104 మెడికల్ క్యాంప్



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని కొత్తపేట పంచాయతీ ఆఫీస్ నందు 104 సిబ్బంది ఆధ్వర్యంలో ప్రతీ నెల మూడవ మంగళవారం నిర్వహించే మెడికల్ క్యాంపును ఆదివారం నిర్వహించారు. ఈ క్యాంప్ నందు వివిధ పరీక్షలు నిర్వహించి మందులను సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి అనుపమ, ఏఎన్ఎం ఉషారాణి, మెయిల్ అసిస్టెంట్ మధు, 104 సిబ్బంది పవన్, ఆశీర్వాదం, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## పట్టాభిరామ స్వామి ఆలయ అభివృద్ధి కోసం విరాళం అందించిన కాసు



కొనకనమిట్ల, మేజర్ న్యూస్: మండలంలోని మెట్టువారి పల్లెలో పట్టాభిరామ స్వామి ఆలయం అభివృద్ధి పనుల కోసం రూ 11,11,116లు విరాళంగా కాసు వెంకటేశ్వర్ రెడ్డి ఆదివారం గ్రామ పెద్దలకు అందించారు. విదేశములో ఉంటున్నప్పటికీ పుట్టిన ఊరుపై ఉన్న మమకారంతో గ్రామ అభివృద్ధిలో భాగంగా ఆలయ అభివృద్ధి కోసం తన వంతుగా విరాళం అందించారు. కాసు శారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవలందిస్తున్నట్లు వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. గ్రామస్తులు విరాళం అందించిన కాసును అభినందించారు.

# నేడు సింగరకొండ 69వ వార్షిక ప్రధాన తిరుణాళ్ల

### - కొండపైన లక్ష్మీనరసింహస్వామి... దిగువన ప్రసన్నాంజనేయ స్వామి

### - ఉదయం 5:30 నుంచి స్వామివార్ల దర్శన భాగ్యం - అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి..



అద్దంకి, మేజర్ న్యూస్: సింగరకొండ 69వ వార్షిక ప్రధాన తిరుణాళ్ల సోమవారం జరగనుంది. తిరునాళ్లకు సంబంధించి ఇప్పటికే బాపట్ల అదనపు ఎస్పి టిపి విఠలేశ్వర్, రెండు దేవాలయాల అధికారులు సుభద్ర, కోటిరెడ్డి తిరునాళ్ల ప్రత్యేక అధికారి తిమ్మనాయుడు పర్యవేక్షిస్తున్నారు. భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను విజయవంతం చేసేందుకు అన్ని రకాల ప్రణాళికలను సిద్ధం చేశారు. సోమవారం ఉదయం 5:30 నుంచి మంగళవారం ఉదయం వరకు నిరాటంకంగా భక్తులకు స్వామివారి దర్శనం కల్పించనున్నారు. బాపట్ల, పల్నాడు, ప్రకాశం, కృష్ణా, నెల్లూరు, జిల్లాల నుంచి సుమారు మూడు లక్షల మంది భక్తులు భారీగా తరలివస్తారని అంచనాలను వేస్తున్నారు. స్వామివార్లను దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ప్రత్యేక క్యూ లైన్లను ఏర్పాటు చేశారు. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు ఉచిత త్రాగునీరు, మజ్జిగ ఏర్పాటు చేసినట్లు ఆలయాల అధికారులు వెల్లడించారు.

**ఆర్టీసీ ప్రత్యేక బస్సులు....**

తిరునాళ్లకు చేరుకునే భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ బెల్లం రామ్మోహన్ రావు తెలిపారు. అద్దంకి, ఒంగోలు, చీరాల, నరసరావుపేట, పొదిలి, వినుకొండ డిపోల నుంచి ప్రత్యేక బస్సులను తిరునాళ్లకు నడపనున్నామన్నారు. అద్దంకి డిపో నుంచి 30 ప్రత్యేక బస్సులను మేదరమెట్ల, మార్టూరు, బల్లికురవ, కొమ్మాలపాడు, ముండ్లమూరు, తాళ్లూరు నుంచి నడుపుతున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో తిరిగే సర్వీసులు రాత్రి సమయంలో నేరుగా తిరుణాలకు నడుపుతామని ఆయన వెల్లడించారు.

### వైభవంగా ప్రసన్నాంజనేయునికి ఉష్ట్ర వాహన సేవ



సింగరకొండ వార్షిక తిరుణాళ్ల లో భాగంగా రెండవ రోజు అత్యంత ప్రసన్నాంజనేయ స్వామికి ఉష్ట్ర వాహన సేవా కార్యక్రమాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. ఆలయ సహాయ కమిషనర్ సుభద్ర, ఉత్సవాల ప్రత్యేక అధికారి తిమ్మానాయుడు ఆధ్వర్యంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించిన ఉష్ట్ర వాహనంపై ఉంచి కోలాట ప్రదర్శన, శృంగేరి మేళం నడుమ ఆలయ మాడవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులతో పాటు సిఐ హజరత్తయ్య, ఉభయ దాతలు బొడ్డుపల్లి శ్రీనివాసరావు అరుణ దంపతులు, గార్లపాటి శ్రీనివాసరావు, ఆలయ సిబ్బంది తదితరులున్నారు.

**విద్యుదీకరణతో ముస్తాబైన ఆలయాలు...**

వార్షిక తిరుణాళ్ల సందర్భంగా రెండు ఆలయాలను భారీ విద్యుదీకరణతో ముస్తాబు చేశారు. భారీ విద్యుత్తు తో స్వామివారి చిత్రపటాలు ఎంతో ఆకర్షణీయంగా ఏర్పాటు చేశారు. వివిధ సామాజిక సత్రములు వద్ద కూడా విద్యుదీకరణతో అలంకరించారు. స్వామివార్లను దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఆయా సామాజిక వర్గాల సత్రం వద్ద నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

**నేడు లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం....**

శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం సోమవారం ఉదయం జరగనుందని ఈవో కోటిరెడ్డి తెలిపారు. ఆలయ ప్రాంగణంలోని వేదిక వద్ద స్వామివారి ఉత్సవమూర్తులకు కళ్యాణం జరిపిస్తామన్నారు. ఇప్పటివరకు 55 మంది దంపతులు తమ పేర్లను నమోదు చేసుకున్నారని తెలిపారు. కొండపైకి వెళ్లాలనుకునే భక్తుల కోసం అద్దంకి పట్టణానికి చెందిన భవిష్య పాఠశాల యాజమాన్యం పాకనాటి అంజిరెడ్డి ,మధుసూదన రెడ్డిల సహకారంతో రెండు ప్రత్యేక బస్సులను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. క్యూ లైన్ లో భక్తులకు మంచినీరు, మజ్జిగ తో పాటు రెండు క్వింటాల పులిహార, దద్దోజనం పంపిణీకి సిద్ధం చేశామన్నారు.

# ప్రకాశం ఇంజనీరింగ్ విద్యార్థుల విజ్ఞాన యాత్ర




కందుకూరు, మేజర్‌న్యూస్: దేశ వ్యవసాయ రంగంలో ఆర్థిక సామాజికంగా కీలకం కానున్న పాడి పరిశ్రమ సందర్శన తమ భవిష్యత్తుకు బాటలు వేస్తుందని ఇంజనీరింగ్ విద్యార్థులు ముక్తకంఠంతో చెప్పారు. ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల ఈ.సీ.ఈ, కంప్యూటర్ సైన్సు, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, ఈ.ఈ.ఈ విద్యార్థులు శనివారం చేబ్రోలు మండలం లోని వడ్లమూడి లో ఉన్న సంగం డెయిరీను సందర్శించారని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సందర్శనకు అనుమతి మంజూరు చేసిన డెయిరీ హెచ్.ఆర్ మేనేజర్ బాలాజీ కి రామయ్య కృతజ్ఞతలు తెలిపారు రామయ్య. ఇంజనీరింగ్ విద్యార్థులను భిన్నంగా సంగం పాల డైరీ సందర్శన ఏర్పాటు చేయడం ప్రకాశం కళాశాల సామాజిక దృపకదానికి నిదర్శనం అని బాలాజీ కొనియాడారు. దివంగత ధూళిపాళ్ల వీరయ్య చౌదరి పాల ఉత్పత్తిదారుల కోసం తన జీవితకాలంలో పోరాడి ట్రస్ట్ ఏర్పాటు చేసి సంగం డెయిరీ విజయానికి బాటలు వేశారని సంగం డెయిరీ చరిత్రను హెచ్. ఆర్ విభాగ ఉద్యోగి యం. సతీష్ విద్యార్థులతో పంచుకున్నారు. సంగం డెయిరీ లో పాలు మరియు పాల ఉత్పత్తులను సేకరించడం, అప్పగించడం, ప్రాసెసింగ్ చేయడం, సంరక్షించడం, ప్యాకింగ్ చేయడం, మార్కెటింగ్ చేయడం, విక్రయించడం మరియు ఎగుమతి చేయడంలో కంపెనీ అనుసరించే పద్ధతులను విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు సతీష్. ఆంధ్రప్రదేశ్‌లోని వడ్లమూడి గ్రామంలోని యూనిట్ రోజుకు 8 లక్షల లీటర్ల పాల ప్రాసెసింగ్ సామర్థ్యాన్ని కలిగి ఉండటం. వివిధ రకాల పశువుల మేతలు, ఇంధన నూనెలు మరియు విత్తనాలతో కూడా వ్యాపారం చేయడం వంటి ప్రత్యేకతలు కలిగిన డెయిరీ నీ సందర్శించడం విద్యార్థుల అదృష్టం అని రామయ్య పేర్కొన్నారు. ప్రపంచ ఆహార వ్యవస్థలో ముఖ్యమైన భాగం పాలు, గ్రామీణ ప్రాంతాల స్థిరత్వంలో కీలక పాత్ర పోషించే పాల డైరీ ల సందర్శన తో ఇంజినీరింగ్ విద్యార్థులలో సామాజిక జ్ఞాన అవగాహన కల్గుతుందని కళాశాల డైరక్టర్ డాక్టర్ కె. విజయ శ్రీనివాస్ వ్యక్త పరిచారు. ఇంజనీరింగ్ విద్యతో పాటు సమాజ భాద్యతను విద్యార్థులో పెంపొందించడం కోసం ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం తమ కళాశాల కర్తవ్యం అని శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు. విద్యార్థులు డెయిరీ సందర్శనతో పాటు కోటప్పకొండ లో వెలిసిన శ్రీ త్రికోటేశ్వర స్వామి వారి ఆలయానికి సందర్శించారు.డైరీ సందర్శనలో విద్యార్థులతో పాటు అసిస్టెంట్ ప్రొఫెసర్స్ గురు శేషు, సులోచన, సుధారాణి మరియు శైలజలు పాల్గొన్నారు.

# గాడిపర్తివారిపాలెంలో ఐదుగురు వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా

### – రాజీనామ పత్రాన్ని రాష్ట్ర మంత్రి 'మేరుగ' కు అందజేత



చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి మండలంలోని గాడిపర్తివారిపాలెంలో పనిచేస్తున్న 5 మంది వాలంటీర్లు సుడిదెల రాఘవరెడ్డి, ఆర్.సాయికృష్ణ, చల్లకొలుసుల ఏడుకొండలు, బత్తుల అనూష, తుపాకులు శ్రీను స్వచ్ఛంధంగా రాజీనామా చేశారు. గాడిపర్తివారిపాలెంలో జరిగే కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర మంత్రి, సంతనూతలపాడు నియోజకవర్గ వైఎస్సార్‌పార్టీ అభ్యర్థి మేరుగ నాగార్జునకు వాలంటీర్లు సుడిదెల రాఘవరెడ్డి, ఆర్.సాయికృష్ణ, చల్లకొలుసుల ఏడుకొండలు, బత్తుల అనూష, తుపాకుల శ్రీను రాజీనామా పత్రాన్ని అందజేశారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొనకూడదని ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు మరియు 2024లో ముఖ్యమంత్రిగా వై.యస్.జగన్ మోహన్‌రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిగా చేయాలనే లక్ష్యంతో వాలంటీర్లు రాజీనామా చేసినట్లు రాజీనామా చేసిన వాలంటీర్లు విలేకర్లకు తెలిపారు. రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున వెంట ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, మండల పార్టీ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, మాజీ జడ్‌పిటిసి గంగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, పులి వెంకట రెడ్డి, సుడిదెల భాస్కర్‌రెడ్డి, గాడిపర్తివారిపాలెం సర్పంచ్ చల్లగొలుసుల ఐవీరయ్య, వెంగారెడ్డి, ఎస్.సుబ్బరామిరెడ్డి, గొద్దటి ప్రసాదు, చల్లగొలుసుల అంకమ్మ రావు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో బడుగుల రక్షణ ప్రశ్నార్థకం

**వైసిపి నేతల భూ కబ్జాలకు బలైపోయిన చేనేత కుటుంబం**

**బడుగు, బలహీన వర్గాలంటే జగన్‌రెడ్డికి చిన్నచూపు**

**టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : బడుగు, బలహీన వర్గాలంటే జగన్ రెడ్డికి చిన్నచూపు బడుగులను బలి తీసుకో వడమేనా సామాజిక న్యాయమంటే జగన్ రెడిని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ ప్రశ్నించారు. ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా జగన్ పాలనపై ధ్వజమెత్తారు. జగన్ రెడ్డి పాలనలో బడుగు, బలహీన వర్గాల ఆస్తులకు రక్షణ లేదన్న విషయం చేనేత కుటుంబం బలవన్మరణంతో మరోసారి రుజువైందనీ తెలియజేశారు. చేనేత కుటుంబం బలవన్మరణానికి ఏం సమాధానం చెప్తావ్ జగన్ రెడ్డీ, ఇదేనా నువ్వు చెబుతున్న సామాజిక న్యాయం. ముఖ్యమంత్రి సొంత జిల్లా కడపలో చేనేత కుటుంబం ఆత్మహత్యకు జగన్ రెడ్డిదే బాధ్యత. వైసీపీ నేతల భూకబ్జాలకు నిండు కుటుంబం బలైపోయిందన్నారు. రాజంపేట నియోజకవర్గం, ఒంటిమిట్ట మండలం, కొత్త మాధవరం గ్రామానికి చెందిన పాల సుబ్బారావు, భార్య పద్మావతి, చిన్న కుమార్తె వినయ ఆత్మహత్యకు పాల్పడటం బాధాకరం అన్నారు. నీ సొంత జిల్లాలోనే పేదల భూములు లాగేసుకుంటున్నారంటే ఇక రాష్ట్రంలో పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు అన్నారు. వ్యవస్థలను చేతుల్లోకి తీసుకుని రికార్డులు తారుమారు చేస్తున్నారు. వైసీపీ నేతల వేధింపులను ఆ కుటుంబం తట్టుకోలేపోయింది. సొంత భూమిని కోల్పోయాం, ప్రభుత్వం న్యాయం చేయదనే ఆవేదనతో పాల సుబ్బారావు కుటుంబం ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. బడుగు, బలహీన వర్గాలంటే జగన్ రెడ్డికి చిన్నచూపు అన్నారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి టార్గెట్ చేసి మరీ బీసీలను వేధిస్తున్నాడు. బీసీల ఆస్తులు దిగమింగి వారిని బలితీసుకోవడం జగన్ రెడ్డికి అలవాటుగా మారింది. కొన్నాళ్ల క్రితం జగన్ సొంత జిల్లా కడపలో నందం సుబ్బయ్య అనే పద్మశాలీ నేతను అత్యంత దారుణంగా చంపేశారు. నేటికీ నిందితులపై చర్యల్లేవు. ఇప్పుడు మరో దారుణానికి ఒడిగట్టారు. వచ్చే ఎన్నికల్లో బడుగు, బలహీన వర్గాలు జగన్ రెడ్డికి బుద్ధి చెప్పడం ఖాయమనీ తెలియజేశారు. ఇకనైనా బీసీలపై దమనకాండ ఆపి నిందితులపై కఠినచర్యలు తీసుకోవాలనీ డిమాండ్ దామచర్ల జనార్ధన్ డిమాండ్ చేశారు.

# 9 డివిజన్ కాలనీ వైసిపి నేతలు టిడిపి తీర్థం

**– దామచర్ల సమక్షంలో పార్టీలోకి చేరిక –**



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని జనార్ధన్ నివాసం నందు 9వ డివిజన్‌కు చెందిన వైసీపీ నాయకులు కావూరి భాస్కర్ రెడ్డి, రామలింగం కృష్ణారెడ్డి, దేవరంపాటి నాగేశ్వరరావు, కోట సురేష్, మేడికొండ కృష్ణలు టిడిపి తీర్థం పుచ్చున్నారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ఆధ్వర్యంలో టీడీపీలోకి చేరారు. వారితో పాటు వారి కుటుంబ సభ్యులు, అనుచరులు 20 మందికి దామచర్ల పార్టీ కండువాలు కప్పి సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మునింద్ర, నడిపినేని భాస్కర్, బి.హరిబాబు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒంగోలులో ఘనంగా మట్టల ఆదివారం



ఒంగోలు,మేజర్‌న్యూస్: మట్టల ఆదివారం సందర్భంగా నగరంలో క్రైస్తవులు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో ఉన్న చర్చీల దైవ సేవకులు మట్టల ఆదివారం విశిష్టతను తెలియజెప్పేలా కార్యక్రమాలను నిర్వహించారు. స్థానిక ప్రగతి కాలనీ ఆరో లైన్ నందు ఉన్న జీసస్ క్రైస్ట్ చర్చి నందు పాస్టర్ సిహెచ్ ఆనంద్ పాల్ ఆధ్వర్యంలో సంఘ పెద్దలు సంఘస్తులు చిన్నారులతో మట్టల ఆదివారం ఘనంగా నిర్వహించారు. క్రైస్తవులకు అతి ముఖ్యమైన ఈస్టర్ పండుగ సందర్భంగా పండుగకు ముందు వచ్చే ఆదివారం జీసస్ క్రైస్ట్‌ను సర్వలోక రాజుగా పట్టాభిషేకం జరిగిన సందర్భంగా ఆనాడు గాడిదపిల్లపై కూర్చుండబెట్టి జయజయద్వానాలతో స్తుతించారు. ఈ సందర్భంగా మట్టల ఆదివారం ఒంగోలు నగరంలో క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు.



# ఇఫ్తార్ విందులో దామచర్ల, షేక్ రియాజ్







ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని గోపాలకృష్ణ కల్యాణ మండపంలో టీడీపీ నాయకులు షేక్ అరిఫా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ ఇందులో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, టీడీపీ, జనసేన బీజేపీ పార్టీల ఏమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్ధన్, జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్‌లు పాల్గొన్నారు. ముందుగా అతిథులను నిర్వహకులు సాదర స్వాగతం పలికారు. అనంతరం మత పెద్దలు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.

ఈ ఇఫ్తార్ విందులో టిడిపి ముస్లీం నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# టిడిపిలోకి వలసల జోరు

**అన్నీ డివిజన్లలో వైసిపికి గుడ్‌బై చెబుతున్న క్యాడర్**

**దామచర్ల సమక్షంలో టిడిపి తీర్థం**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు నగరంలోని జనార్ధన్ నివాసం నందు ఒంగోలు నగరానికి చెందిన వైసీపీ ముస్లిం మైనారిటీ నాయకులు ఆ పార్టీని వీడి ఎండీ షరీఫ్, ఎండీ అజమస్తారి, లాల్ బాబు, అబ్దుల్ ఖాదీర్, వసేం సోనులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ఆధ్వర్యంలో టీడీపీలోకి చేరారు. వారితో పాటు వారి కుటుంబ సభ్యులు, అనుచరులు 45 మందికి జనార్ధన్ కండవాలు కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుర్రం కిరణ్, నెలకుర్తి శ్రీనివాసులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**1వ డివిజన్‌లో....**

సాయంత్రం ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయం నందు 1వ డివిజన్ కు చెందిన వైసీపీ పార్టీకిలోని యువత దరిసిముక్కల సందీప్, మల్లెల అనిల్, బొంతా ఆకాష్, దారిసి ముక్కల నిఖిల్, కోటపూడి రాకేష్‌లు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ఆధ్వర్యంలో టీడీపీలోకి చేరారు. వారితో పాటు వారి యువత 50 మందికీ జనార్ధన్ కండవాలు కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు నావూరి కుమార్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీని వీడి టిడిపిలో చేరిన తిరుపతిరెడ్డి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేములపాడు గ్రామంలో శంఖారావం-సూపర్ సిక్స్ పథకాలను మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరిస్తూ క్యాలెండర్ పంపిణీ చేస్తూ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డికి సైకిల్ గుర్తు మీద ఓటు వేయమని ప్రజలకు వివరించడం జరుగుతున్నది. రాబోయే ఎన్నికల్లో ఘనవిజయం సాధించాలని మన ఉగ్ర నరసింహారెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా చూడాలని కనిగిరి అభివృద్ధి చెందాలంటే సైకిల్ గుర్తుకు ఓటెయ్యండి అమరావతిని కాపాడండి భావితరాలకు బాటలు వేయండి అన్నారు. ఈ కార్యక్రమంలో వేములపాడు మాజీ సర్పంచ్ జెట్టబోయిన తిరపతయ్య వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య మండల తెలుగుదేశం నాయకులు కుందూరు నారాయణరెడ్డి గాయం రామిరెడ్డి దోసపాటి బ్రహ్మంగౌడ్, చీకటి వెంకటసుబ్బయ్య, కోటపాటి శేషయ్య తాతపూడి బుజ్జి, మాసపోగు ఎర్రయ్య, దేవి రెడ్డి రాజారామిరెడ్డి, పగడాల శ్రీరాములు రెడ్డి పోతులూరి వీరాచారి, వేములపాడు సర్పంచ్ మల్లెల తిరుపతయ్య, దోసపాటి శివకుమారి, ముక్కు వెంకటేశ్వర రెడ్డి, వెంకటేశ్వర్లు చెన్నయ్య, బూచి చిన్న కోటిరెడ్డి, కేతిరెడ్డి కొండారెడ్డి, తదితర తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిరస్మరణీయుడు 'వేమా యల్లయ్య'

## – రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున – వేమా యల్లయ్య 28వ వర్ధంతి సభలో

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చిరస్మరణీయుడు వేమా యల్లయ్య అని రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున పేర్కొన్నారు. ఆదివారం రాత్రి చీమకుర్తి మండలంలోని కె.వి.పాలెంలో వేమా యల్లయ్య 28వ వర్ధంతి సభ ఆయన తనయుడు చీమకుర్తి జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి మేరగ నాగార్జున మాట్లాడుతూ వేమా యల్లయ్య చేసిన సేవలను కొనియాడారు. స్వర్గీయ వేమా యల్లయ్య ఆశయ సాధనకు ఆయన తనయుడు చీమకుర్తి జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు కొనసాగించాలన్నారు. తొలుత వేమా యల్లయ్య చిత్రపటానికి రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టరు.బి.జవహర్, కౌన్సిలర్లు, వైఎస్సార్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, వేమా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబునాయుడు తోనే సాధ్యం

## మాజీ ఎమ్మెల్యే కందుల తనయుడు కందుల విఘ్నేష్ రెడ్డి

పొదిలి, రూరల్ మేజర్ న్యూస్ : ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తనయుడు కందుల విగ్నేష్ ఆదివారం అక్కచేరువు గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని విధాల సర్వనాశనం చేశారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు వస్తేనే ప్రజలకు భవిష్యత్తు గ్యారెంటీ ఉంటుందని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో తన తండ్రి కందులు నారాయణరెడ్డిని ప్రజలు ఆశీర్వదిస్తే మండలాన్ని అభివృద్ధి చేసి చూపిస్తారని చెప్పారు. మరోసారి వైసీపీ అధికారంలోకి వస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందని ఆరోపించారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమానికి వచ్చిన కందుల విఘ్నేష్ రెడ్డి కి ప్రజలు నీరాజనాలు పలికారు. మహిళలు తిలకం దిద్ది,హారతులు పట్టారు. నాయకులు పూలమాలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ టిడిపి నాయకులు పాల్గొన్నారు



# పారిశ్రామిక వ్యక్తుల చేతుల్లో సిబిల్ స్కోర్ .. ఉపాధి అవకాశాలు అన్యాయం

## – రాయపాటి జగదీష్

ఒంగోలు, మేజర్‌న్యూస్: పారిశ్రామిక వ్యక్తుల చేతుల్లో సిబిల్ స్కోర్ ఉపాధి అవకాశాలు అన్యాయం జరుగుతుందని విద్యార్థి యువజన సంఘాల ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి రాయపాటి జగదీష్ స్థానిక ప్రచారంలో భాగంగా ఒంగోలులో విద్యార్థి యువకులతో సమావేశమై జాతీయ బ్యాంకులు, ప్రవేట్ బ్యాంకులు, ప్రవేట్ ఫైనాన్స్ సిబిల్ స్కోర్‌ను పారిశ్రామికవేత్తల చేతుల్లో పెట్టి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఓసీల్లో వెనకబడిన వర్గాలు యువతను ఉపాధి అవకాశాలకు దూరం చేస్తున్నారని జాతీయ బ్యాంకులో పౌరులు అకౌంట్ ఓపెన్ చేసుకునేటప్పుడు అడగని సిబిల్ స్కోర్ అదే పౌరుడు ఆ బ్యాంకు లోన్ అప్పుగా అడిగితే సిబిల్ స్కోర్



పేరుతో అన్యాయానికి గురి చేస్తున్నారన్నారు ఈ విషయాన్ని పార్లమెంట్లో మాట్లాడి సిబిల్ స్కోర్‌ను శాశ్వతంగా తీసేస్తామని పారిశ్రామికవేత్తలు ప్రైవేట్ బ్యాంకులు కలిసి సిబిల్ స్కోర్ అని ఒక సమస్య పెట్టి మైక్రో ఫైనాన్స్ సమస్యలు ఐదు రూపాయల నుంచి వడ్డీకి అప్పుగా ఇచ్చి పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు కావాలని సిబిల్ స్కోర్ తగ్గిందని జాతీయ బ్యాంకుల్లో ఇవ్వకుండా అన్యాయాన్ని గురి చేస్తున్నారు. డబ్బు దాచుకునేటప్పుడు చూడని సిబిల్ స్కోర్ రుణం అడిగినప్పుడు బ్యాంక్ ఎందుకు చూస్తుంది. దీని భారత దేశంలో ఉన్న ఆర్బిఐ దృష్టికి తీసుకెళ్లి శాశ్వతంగా సిబిల్ స్కోర్ తీసేస్తారని రాయపాటి జగదీష్ విద్యార్థి యువతకు హామీ ఇచ్చాడు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన జెసి నాయకులు కుమార్, పుష్ప రాజ్, శ్రీకృష్ణ, కరుణాకర్, సూర్య, కార్తీక్, అశోక్, వెంకట్‌లు పాల్గొన్నారు.

# అన్నా ను గెలిపించాలని కోరుతూ దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో ప్రచారం

పొదిలి, మేజర్ న్యూస్ : మార్కాపురం నియోజకవర్గం వైకాపా అభ్యర్థి అన్నా రాంబాబు ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి లను గెలిపించాలని కోరుతూ అదివారం మల్లవరం గ్రామ పంచాయితీలో వైఎస్ఆర్సిపి దివ్యాంగుల విభాగం పొదిలి మండల అధ్యక్షులు దేవెళ్ల ఆంజన యులు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపిం చాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల హామీలను 95% అమలు చేశారని ఆయన గుర్తు చేశారు. వైకాపా ప్రభుత్వం లోనే సంక్షేమ పథకాలు అమలు అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం నాయకులు శ్రీను, నరసింహ ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎఫ్ బలగాలతో కవాతు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండలంలో మే 13వ తేదీన జరగనున్న ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో జరగాలని కనిగిరి డిఎస్పి రామరాజు అన్నారు. ఆదివారం హనుమంతుని పాడు మండల కేంద్రంలో సిపిఎఫ్ ఫోర్స్‌తో కలిసి కవాతు నిర్వహించారు. అనంతరం బహిరంగ సభను ఎస్సై పులి శివ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# భక్తిశ్రద్ధలతో పోలేరమ్మకు ప్రత్యేక పూజలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న పోలేరమ్మ దేవస్థానం ఆలయంలో ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో చేరుకుని అమ్మవారికి మొక్కులు చెల్లించారు. ఈ మొక్కులు చెల్లించుటకు మండలంలోని పలు గ్రామాలతో పాటు పక్క మండలాలైన సింగరాయకొండ, కందుకూరు, కొండేపి, పొన్నలూరు, టంగుటూరు మండలాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి ఆలయంలో చేరుకుని మొక్కులు చెల్లించారు. భక్తులు కోరిన కోరికలు తీర్చే తల్లి పోలేరమ్మ అంటూ ఆలయం చుట్టూ ప్రదర్శన నిర్వహించారు. అమ్మవారి దర్శనానంతరం వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు, ఆలయ కార్యనిర్వాణాధికారి ఆర్.శివశంకర్ తెలిపారు.

# అంకాలమ్మ ఆలయంలో కందుల ప్రత్యేక పూజలు

పొదిలి, రూరల్ మేజర్ న్యూస్ : కంబాలపాడు గ్రామం బిట్స్ కాలేజీ వద్ద వేంచేసి ఉన్న అంకాలమ్మ ఆలయంలో ఆదివారం నాడు మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత మార్కాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కందుల



నారాయణరెడ్డి ప్రత్యేక పూజలు జరిపారు. కందులకు టీడీపీ పార్టీ ఎమ్మెల్యే టికెట్ వస్తే అమ్మవారికి మొక్కులు తీర్చుకుంటామని తెలుగుదేశం గొంట్ల రవి కుమార్, నడిపి ఓబుల్ రెడ్డి మొక్కుకోవడం జరిగింది. దీంతో కందుల వారితో కలసి అంకాలమ్మ ఆలయానికి చేరుకొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తల మండలి




కమిటీ తరఫున బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత బెల్లంకొండ విజయలక్ష్మి ఆలయ మర్యాదలతో కందులకు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలను కందులకు అందజేశారు .ఈ సందర్భంగా కందుల మాట్లాడుతూ తన నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని అమ్మవారిని తాను కోరుకున్నట్లు చెప్పారు. అలాగే అమ్మవారి కృప వల్ల తాను విజయం సాధిస్తాననే విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కందులతోపాటు పలువురు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు శెలవు అయినా ఇంటిపన్నుల వసూలు కేంద్రం అందుబాటులో

## – చీమకుర్తి మున్సిపల్ కమిషనర్ ఈశ్వరరాజు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః నేడు (హోలీ) శెలవు అయినప్పటికి ఆర్థిక సంవత్సరం ముగింపు మరియు ప్రజల సౌకర్యార్థం మున్సిపల్ కార్యాలయం నందు ఇంటి పన్నుల వసూలు కేంద్రం అందుబాటులో ఉంటుందని, అన్ని వార్డు సచివాలయములలో కూడా ఇంటి, నీటి మరియు ఖాళీ స్థలం పన్నులు చెల్లించి రసీదు పొందవచ్చునని, దీర్ఘకాలంగా అధిక మొత్తంలో బకాయిలు ఉన్న ఇంటి యజమానులు ఒకేసారి మొత్తం చెల్లించి వడ్డీ మినహాయింపు పొందవచ్చునని, ఈ అవకాశం మార్చి 31 వరకు మాత్రమే ఉంటుంది, కావున చీమకుర్తి పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చీమకుర్తి మున్సిపల్ కమీషనర్ ఎన్.ఈశ్వరరాజు ఒక ప్రకటనలో తెలియజేశారు.



## ఘనంగా గ్రంధి వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: సాగర్ గ్రంధి ఎక్స్‌పోర్ట్స్ సంస్థల అధినేత గ్రంధి వెంకటేశ్వరరావు 84వ జన్మదినం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం పాత సింగరాయకొండ పంచాయతీ పరిధిలోని జివిఆర్ ఫ్యాక్టరీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా విచ్చేసి గ్రంధి వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఒంగోలు రిమ్స్ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని జివిఆర్ ఫ్యాక్టరీ జి.ఎమ్.శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశాలను కల్పించిన మహోన్నత వ్యక్తి గ్రంధి వెంకటేశ్వరరావు అని ఆయనను కొనియాడారు. ఈ రక్తదాన శిబిరంలో రక్త దానం చేయడానికి స్వచ్ఛందంగా సుమారుగా 100 మంది పాల్గొన్నారని తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ మేనేజర్ బాబురావు, రిమ్స్ వైద్యులు వెన్నెల, బ్రహ్మయ్య, బాలాజీ, శంకర్, తెల్లదొరై, వైద్య సిబ్బంది, ఫ్యాక్టరీ సిబ్బంది పాల్గొన్నారు.

## కొండెపి నియోజకవర్గానికి రూపురేఖలు మారుస్తా: మంత్రి సురేష్



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: 2024 జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మళ్లీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కంకణం కట్టాలని రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి కొండెపి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ బాబు పేర్కొన్నారు. ఆదివారం రాత్రి మండల పరిధిలోని కే.బిట్రగుంట గ్రామంలో రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి కొండెపి నియోజకవర్గ వైసిపి సమన్వకర్త రాకతో గ్రామంలో పరిచయ కార్యక్రమం ఆ గ్రామ వైసిపి సీనియర్ నాయకుడు కుండ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పల్లె పల్లెలో సురేష్ అన్న కార్యక్రమం చేపట్టారు. కొండెపి నియోజకవర్గానికి మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశం మేరకు ఈ నియోజకవర్గం కు రావడం జరిగిందని ప్రజలు సహకరించి రాబోయే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కొండెపి నియోజకవర్గానికి రూపురేఖలు మారుస్తానని ఈ సందర్భంగా ఆయన భరోసా కల్పించారు. ప్రజలు ఏ సమస్య అయినా తమ దృష్టికి తీసుకురావచ్చు అని ఆ సమస్య వీలైనంతవరకు పరిష్కారం మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ప్రజల సేవ చేయడం కోసమే రాజకీయాల్లోకి రావడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు కలిసిమెలిసి గ్రామాల్లో ఓట్లపై దృష్టి పెట్టి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి జండా ఎగిరే విధంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మనోహర్, మండల జేసీసీ కన్వీనర్ టి.రామచంద్రయ్య, గ్రామ వైసిపి నాయకులు కే.చెంచు రెడ్డి, కృష్ణారెడ్డి, జైపాల్ పాల్గొన్నారు.

## కార్పొరేట్లకు కొమ్ముగాస్తున్న ఎన్‌డిఏ కూటమిని ఓడించండి: సీఐటీయు



కనిగిరి, మేజర్‌న్యూస్: కార్పొరేట్లకు కొమ్ముగాస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తున్న ఎన్‌డిఏ కూటమిని రానున్న ఎన్నికల్లో ఓడించడానికి కార్మిక వర్గం సిద్ధం కావాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ కార్మికుల కు పిలుపునిచ్చారు. ఆదివారం కనిగిరి సుందరయ్య భవనంలో సిఐటియు జిల్లా శిక్షణ తరగతులు ప్రారంభిస్తూ మాట్లాడారు. కేంద్రంలో బిజెపి అధికా రంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాల ను సవరించి లేబర్ కోడ్లు తీసుకు రావటం ద్వారా కార్పొరేట్ల దోపిడీకి తలుపులు బార్లా తెరిచిందన్నారు. ప్రకృతివనరులను, ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్లకు కట్టబెడుతుందన్నారు. స్కీంవర్కర్లకు కనీస వేతనాలు అమలుకావడం లేదన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం లేదన్నారు. ప్రభుత్వరంగ సంస్థలు పరిరక్షణకు, కార్మిక హక్కుల కోసం జరుగుతున్న ఉద్యమాలపై నిర్బంధానికి పూనుకుంటున్న పాలకులకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు వి.మాలకొండ రెడ్డి, కె.వి.పి.యస్ జిల్లా కార్యదర్శి బి.రఘురామ్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిసి కేశవరావు, జిల్లా కార్యదర్శి కే మాల్యాద్రి, నాయకులు రాయల మాలకొండయ్య, డివైఎఫ్ఐ నాయకులు నరేంద్ర, జెవివి జిల్లా నాయకులు శ్రీనివాసులు, ఐద్వా నాయకురాలు బషీరా, వివిధ రంగాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## చేతిపంపు మరమ్మతులు చేపట్టాలని ఎస్టీ కుటుంబాల వినతి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పలపాడు పంచాయితీ పరిధిలోని డిజిపేట రహదారిలోని పునీ త ఆంధ్రీయ కాలనీకి చెందిన 20 ఎస్టీ కుటుంబాలకు చేతిపంపు మరమ్మతులకు నోచుకొని దాదాపు నాలుగు నెలలుగా తాగునీటికి తీవ్రఇబ్బందులు పడుతున్నా అధి కారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించడంపై పలువురు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. చేతిపంపు రిపేరు గురించి స్థానిక మండల కార్యాలయంలో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించు కోవడం లేదని చేతిపంపు కొట్టుడురాడ్లు అరిగి గడ్డపారతో కష్టంగా కొట్టుకుంటూ ఇబ్బందులు పడుతున్నామని ఇటీ వల కొట్టుడుపంపు పూర్తిగా విరిగిపోయినట్లు వేసవి ఎండలు తీవ్రంగా ఉండి కాలనీలో నీటికష్టాలు తొలగించా లని సిపిఐ మండల కార్యదర్శి యస్‌కెవై పెదమస్తాన్ కోరారు.

## సీపీఎఫ్ బలగాలతో కవాతు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండలంలో మే 13వ తేదీన జరగనున్న ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో జరగాలని కనిగిరి డిఎస్పి రామరాజు అన్నారు. ఆదివారం హనుమంతుని పాడు మండల కేంద్రంలో సిపిఎఫ్ ఫోర్స్‌తో కలిసి కవాతు నిర్వహించారు. అనంతరం బహిరంగ సభను ఎస్సై పులి శివ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రామరాజు మాట్లాడుతూ మండలంలో ప్రతి ఒక్క గ్రామంలో ఓటును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అలాగే సమస్యాత్మక గ్రామాలను గుర్తించి బైండోవర్ కేసులు నిర్వహిస్తామని ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## ఏడు విడతల్లో లోక్‌సభ ఎన్నికలు

ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్‌తో పాటు ఇటీవల నియమితులైన ఇద్దరు కమిషనర్లు జ్ఞానేశ్ కుమార్, సుఖ్‌బీర్ సింగ్ సంధు లోక్‌సభతో పాటు 4 రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, ఒడిశా, సిక్కిం శాసనసభలకు ఎన్నికలు జరుగనున్నాయి. దేశంలోని వివిధ స్థానాల్లో ఖాళీ అయిన అసెంబ్లీ స్థానాలకు సైతం షెడ్యూల్ విడుదల చేశారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది.

**ముఖ్యమైన తేదీలు:**

- ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు ఏప్రిల్ 18న నోటిఫికేషన్ విడుదల. పోలింగ్ తేదీ మే 13.
- జూన్ 4న ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన.
- తెలంగాణలో లోక్ సభ ఎన్నికలకు ఏప్రిల్ 18న నోటిఫికేషన్ విడుదల. పోలింగ్ తేదీ మే 13.
- మొత్తం 7 దశల్లో సార్వత్రిక ఎన్నికలు. ఏపీ,

మొత్తం 543 లోక్ సభ స్థానాలకు ఏడు విడతల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ ఎన్నికలు ఏప్రిల్ 19న ప్రారంభమై, జూన్ 1వ తేదీన ముగుస్తాయి. కౌంటింగ్, ఫలితాల ప్రకటన జూన్ 4వ తేదీన ఉంటుంది.

**దశల వారీగా లోక్ సభ ఎన్నికల వివరాలు..**

**తొలి విడతలో..**(స్థానాలు : 102)
- ఎన్నికల నోటిఫికేషన్: 28 మార్చి 2024
- నామినేషన్లకు చివరి తేదీ: 2 ఏప్రిల్
- నామినేషన్ల ఉపసంహరణ గడువు: 30 మార్చి
- పోలింగ్ తేదీ: ఏప్రిల్ 19, 2024
- ఓట్ల లెక్కింపు: 4 జూన్ 2024

**లోక్‌సభ ఎన్నికలు రెండో విడత ..** (స్థానాలు : 89)
- ఎన్నికల నోటిఫికేషన్: 28 మార్చి 2024
- నామినేషన్లకు చివరి తేదీ: 4 ఏప్రిల్ 2024
- నామినేషన్ల పరిశీలన: 5 ఏప్రిల్ 2024
- అభ్యర్థిత్వం ఉపసంహరణ గడువు: 8 ఏప్రిల్ 2024
- పోలింగ్ తేదీ: 26 ఏప్రిల్ 2024
- ఓట్ల లెక్కింపు: జూన్ 4, 2024

**లోక్‌సభ ఎన్నికలు మూడో విడత** (స్థానాలు : 94)
- ఎన్నికల నోటిఫికేషన్: 12 ఏప్రిల్ 2024
- నామినేషన్లకు చివరి తేదీ: 19 ఏప్రిల్ 2024
- నామినేషన్ల పరిశీలన: 20 ఏప్రిల్ 2024
- అభ్యర్థిత్వం ఉపసంహరణ గడువు: 22 ఏప్రిల్
- పోలింగ్ తేదీ: 7 మే 2024
- ఓట్ల లెక్కింపు: 4 జూన్ 2024




**లోక్ సభ ఎన్నికలు నాలుగో విడత** (స్థానాలు : 96)
- ఎన్నికల నోటిఫికేషన్: 18 ఏప్రిల్ 2024
- నామినేషన్లకు చివరి తేదీ: 25 ఏప్రిల్ 2024
- నామినేషన్ల పరిశీలన: 26 ఏప్రిల్ 2024
- అభ్యర్థిత్వం ఉపసంహరణకు గడువు: 29 ఏప్రిల్
- పోలింగ్ తేదీ: 13 మే 2024
- ఓట్ల లెక్కింపు: 4 జూన్ 2024

**లోక్‌సభ ఎన్నికలు ఐదో విడత** (స్థానాలు : 49)
- ఎన్నికల నోటిఫికేషన్: 26 ఏప్రిల్ 2024
- నామినేషన్లకు చివరి తేదీ: 3 మే 2024
- నామినేషన్ల పరిశీలన: 4 మే 2024
- అభ్యర్థిత్వం ఉపసంహరణకు గడువు: 6 మే 2024
- పోలింగ్ తేదీ: 20 మే 2024
- ఓట్ల లెక్కింపు: 4 జూన్ 2024

**లోక్‌సభ ఎన్నికలు ఆరో విడత** (స్థానాలు : 57)
- ఎన్నికల నోటిఫికేషన్: 29 ఏప్రిల్ 2024
- నామినేషన్లకు చివరి తేదీ: 6 మే 2024
- నామినేషన్ల పరిశీలన: 7 మే 2024
- అభ్యర్థిత్వం ఉపసంహరణకు గడువు: 9 మే 2024
- పోలింగ్ తేదీ: 25 మే 2024
- ఓట్ల లెక్కింపు: 4 జూన్ 2024

**లోక్‌సభ ఎన్నికలు ఏడో విడత** (స్థానాలు : 57)
- ఎన్నికల నోటిఫికేషన్: 7 మే 2024
- నామినేషన్లకు చివరి తేదీ: 14 మే 2024
- నామినేషన్ల పరిశీలన: 15 మే 2024
- అభ్యర్థిత్వం ఉపసంహరణకు గడువు: 17 మే 2024
- పోలింగ్ తేదీ: 1 జూన్ 2024